విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 18 నవంబర్ 2023 8పేజీలు

---- ముఖ్యమంత్రి పర్యటన ----

విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఈ నెల 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి సూళ్లూరుపేట నందు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని ఎలాంటి అలసత్వం లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కే నారాయణ స్వామి మరియు రాష్ట్ర అటవీ, విద్యుత్తు, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి సంయుక్త ంగా అన్నారు.శుక్రవారం ఉదయం సూళ్లూరుపేట నియోజక వర్గం తడ మండలం మాంబట్టు సమీపంలో అపాచీ పరిశ్రమ దగ్గర సిఎం పర్యటన హెలిప్యాడ్, బహిరంగ సభ వేదిక, పార్కింగ్ స్థలాన్ని ఉప ముఖ్య మంత్రి మరియు జిల్లా ఇంఛార్జిమంత్రి కె. నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ, విద్యుత్తు, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి సంయుక్తంగా తిరుపతి ఎంపీ ఎం. గురుమూర్తి, ఎమ్మెల్సీలు మేరుగ మురళి, బల్లి కళ్యాణ చక్రవర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్

2

ఏమిచ్చి ఋణం తీర్చుకుంటాం

నా ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు రుణపడి ఉంటా

---- జన్మదిన వేడుకల్లో మంత్రి రోజా ----

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు నగరి నియోజకవర్గంలో నా కోసం అనుక్షణం కృషి చేస్తున్న నా వాళ్లకి ఏమిచ్చి ఋణం తీర్చుకుంటాం నా ఊపిరి ఉన్నంత వరకు నగరి ప్రజలకు రుణపడి ఉంటానని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా స్పష్టం చేశారు. పుత్తూరు మండలం వేపగుంట సమీపంలోని కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన జన్మదిన వేడుకల్లో మంత్రి రోజా ప్రసంగించారు అశేష అభిమానులు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యుల హర్షధ్వానాల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాకు సహకరించిన వాళ్ళు, నేను బాగుండాలి అని ఆశీర్వదిస్తున్న, ఆశీర్వదించిన వాళ్ళు నా కష్టసుఖాలలోపాలుపంచుకుంటారని తెలిపారు. ఎప్పుడూ సక్సెస్ ఫుల్‌గా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరు కూడా నాతో ఉండి నా పుట్టినరోజు సెలబ్రేషన్స్ చేయటం అనేది ఎవరికైనా పరిపూర్ణత సాధించినట్లేనని అన్నారు. తల్లిదండ్రులు లేకపోయినా మా సోదరులు, వారి కుటుంబ సభ్యులు, వదినలు, పిల్లలు మరియు ముఖ్యంగా నాకు వెంట నీడలా ఉంటూ నన్ను ప్రతినిత్యం, ప్రతిక్షణం నీవల్ల అవుతుందని, నువ్వు చేయగలవు అంటూ నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించిన నా భర్త సెల్వమణి ఎప్పుడూ కూడా నాకు సహకరించిన నా పిల్లలు అలాగే ప్రజలకు సేవ చేయాలని నన్ను ఎమ్మెల్యేని చేయటమే కాకుండా మంత్రి కూడా చేసిన మా దేవుడు ఇచ్చిన అన్న జగన్మోహన్ రెడ్డి ఈరోజు నేను ఎక్కడికి వెళ్ళినా కూడా మంత్రిగా ప్రోటోకాల్ అందుకుంటూ గౌరవంగా సర్వీస్ చేయగలుగు తున్నానంటే దానికి కారణమైన నగరి ప్రజలకి, వైయస్ఆర్సీపీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు అలాగే పాదాభి వందనాలు తెలియజేసుకుంటున్నానని ఉద్వేగంగా చెప్పారు. ఎందుకంటే ఎవరు కూడా వారికి వారే పైకి రాలేరని వారు పైకి రావాలి అంటే అడుగడుగున అందరూ కూడా సహకరించినప్పుడే మనం పైకి రాగలమని అన్నారు ప్రతిపక్షాలను చెడుగుడి ఆడి జగనన్నను ముఖ్యమంత్రిని చేయడమే కాకుండా నగిరి లో తీన్మార్ కొట్టాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం మీకు చెప్పిన మాట ప్రకారం అన్ని చేస్తున్నా మని. ఈరోజు ఎప్పుడు ఫోన్ చేసినా లేదా గడపగడపకు మీరు మమ్మల్ని పలకరించి మీకు కావాల్సిన ఏది చెప్పినా కూడా చేస్తున్నామని

2

ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దించాల్సిందే

------ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. నాగ సుబ్బారెడ్డి ------

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ చిత్తూరు ఏఐటిసి అనుబంధ సంఘాల నగర కౌన్సిల్ సమావేశం దాసరి చంద్ర అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ .నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాల్సిందే అని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్పి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్మిక , రైతు వ్యతిరేక విధానాలను ఎండ కట్టారు. దేశంలో రాష్ట్రంలో రైతులు కార్మికులు ఇబ్బందులకు గురి అవుతున్న పట్టించుకోకపోవడం దుర్మార్గం ,దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలను ఆదాని, అంబానీలకు కట్టబెట్టి దేశాన్ని ,దేశ ప్రజలను దగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడిగే ధైర్యం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి లేదన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం సమన్వయంగా ఐక్య పోరాటాలు చేస్తూ బిజెపి ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటం కొనసాగించాలని కార్మిక వర్గానికి రైతాంగానికి ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. విశాఖ ఉ క్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి బిజెపి ప్రభుత్వం మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే సపోర్ట్ చేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును కార్మిక వర్గం ఎండగట్టాలన్నారు . నవంబర్ 27, 28 విజయవాడలో జరిగే కార్మిక రైతు మహాధర్నాను జయప్ర దం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టి.కోదండ నాయకులు సత్యమూర్తి గోపీనాథ్, మణి, రమాదేవి, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, గంజి రామమూర్తి,సుబ్రహ్మణ్యం, ప్రభావతి, వెంకటేష్, రజిని కుమార్ , అరుణ,జయచంద్ర, నాగరాజ్ , జయశంకర్ , సురేష్, వినాయక , దొరస్వామి, కృష్ణ, శ్రీనివాసులు, మురుగేషన్ , కమల్ , జయలక్ష్మి, రమ,మణి మేగల, మోహన్ , బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు సమావేశ అనంతరం చిత్తూరు నగర ఏఐటియుసి నగర సమితికి కొత్త నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం

ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

మోడీ ఏకపక్ష ధోరణిని మార్చుకోవాలి

8

క్లైయిమ్‌ల పరిశీలన

జాగ్రత్తగా చేపట్టండి

తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి హరిత

విశాలాంధ్ర - తిరుపతి : ఓట్ల తొలగింపు, చేర్పులపై ప్రజల నుండి వచ్చిన క్లైయిమ్‌ల పరిశీలన జాగ్రత్తగా చేపట్టాలని తిరుపతి నియోజక ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత అధికారులను ఆదేశించారు. క్లైయిమ్‌ల పరిశీలన, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు తదితర అంశాలపై శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెక్టోరల్ ఆఫీసర్స్, సూపర్ వైజర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో 267 పోలింగ్ కేంద్రాలకు 26 మంది సెక్టోరల్ ఆఫీసర్స్ ను ఏర్పాటు చేశామని అన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సం బంధించి ప్రజలనుండి వచ్చిన

2

విశాలాంధ్ర-వెదురుకుప్పం: భూములు లేని నిరుపేదలకు వారి అనుభవంలో సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేస్తున్న తరుణంలో పేదలందరికి అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేస్తామని హామీ ప్రకటించిన విషయం తెల్సిందే. ఆదిశగా ప్రభుత్వం ఇప్పటికి అమలు చేసింది. ఈ క్రమంలో వెదురుకుప్పం మండలంలోని 32 రెవెన్యూ గ్రామాల నుంచి సుమారు 3450 మంది పేద రైతులు తమ భూములకు హక్కులు కల్పించాలని దరఖాస్తులు చేసుకున్నారు. ఈ క్రమంలో ఆయా గ్రామ సచివాలయ పరిధిలోని సర్వేయర్లు ఆయా దరఖాస్తులు పరిశీలించి గ్రామ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సర్వేలు చేశారు .అంతవరకు బాగానే ఉన్నా తర్వాత పట్టాలు సిద్ధం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవ హరించారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఒకవేళ దరఖాస్తు దారునికి పట్టా పొందడానికి అర్హత లేక పోతే వారికి కారణాలు వివరిస్తూ ఎండార్స్‌మెంట్ ఇచ్చి బాధ్యతగా

2

అసైన్మెంట్ పట్టాల మంజూరులో

ఝలక్

- సుమారు 3450 మంది దరఖాస్తులు
- పట్టాలు కేవలం 63 మందికే
- అంతా రెవెన్యూ నిర్లక్ష్యమే
- ప్రభుత్వ లక్ష్యం గాలికి...

అసైన్మెంట్ పట్టాల మంజూరులో ఝులక్

(మొదటి పేజీ తరువాయి) అధికారులు వ్యవహరించాల్సి ఉందని వాపోతున్నారు. కొన్ని రెవెన్యూ గ్రామాల్లో పూర్తిగా అసైన్మెంట్ పట్టాలు మంజూరు కాలేదని తెలుస్తోంది.దరఖాస్తు దారుల భూములు సర్వేలు చేసి వివరాలు సేకరించిన అధికార యంత్రాంగం కేవలం 63 మంది లబ్ధిదారులకు 57.08 ఎకరాలు మాత్రమే పట్టాలు సిద్ధం చేసి చేతులు దులుపుకొన్నారని వాపోతున్నారు.మండల పరిధి లో 32 రెవెన్యూ గ్రామాల్లో కూడా కేవలం 10 రెవెన్యూ గ్రామాలలో మాత్రమే మొక్కుబడిగా పట్టాలు సిద్ధం చేసి మమ అనిపించారని ప్రచారంలో ఉంది. మిగతా 22 రెవెన్యూ గ్రామాల్లో ఒక్క పట్టా కూడా మంజూరు కాలేదని చెబుతున్నారు. దీంతో అర్హులైన పేదలకు అసైన్మెంట్ పట్టాల మంజూరు లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యానికి అధికార యంత్రాంగం నిర్లక్ష్యం తోడై అభాసుపాలు అవుతోందనివిమర్శలు వెల్లువెత్తుతున్నాయి.స్థానిక కార్యాలయానికి అధిక సంఖ్యలో వస్తున్న దరఖాస్తుదారుల కు రెండో విడత పట్టాలకు సిద్ధం చేస్తామని మభ్యపెట్టి పంపిస్తున్నారు.నిజానికి ఆదిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని క్షేత్ర స్థాయి సిబ్బంది తెలిపారు.ఏది ఏమైనా కొండంత ఆశగా పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గోరంత కూడా న్యాయం జరగలేదని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇదే విషయమై ఇంచార్జి తహసిల్దార్ రవికుమార్ వివరణ కోరగా వెదురుకుప్పం లో గతం లో ఉన్న తహసిల్దార్ లు అసైన్మెంట్ పట్టాల వ్యవహారం చూడాల్సి ఉందన్నారు.ప్రస్తుతం తాము కొద్దికాలంగా ఇంచార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం సిజెఎఫెస్ భూముల పై హక్కు పత్రాలు మంజూరు చేసే ప్రక్రియ లో ఉన్నామని అన్నారు.రెండో విడత అసైన్మెంట్ పట్టాల కోసం చర్యలు తీసుకోవడానికి వెదురుకుప్పం లో సిబ్బంది అనుకూలంగా లేరని వివరించారు.

విజయవంతం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి) రాంకుమార్, జిల్లా కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి, జెసి డి కె బాలాజీ, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించిన అనంతరం స్థానిక సూళ్లూరుపేట టివిఆర్ఆర్ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ పేదలందరి పక్షపాతి,నవరత్నాల అమలుతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న మన సంక్షేమ సారథి మన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అందరు అధికారులు ప్రజాప్ర తినిధులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలనీ కోరారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం పర్యటనకు ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా పనిచేసి విజయవంతం చేయాలని సూచిం చారు.సమావేశ ప్రారంభంలో కలెక్టర్ మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న నేపథ్యంలో ముందస్తుగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు బాధ్యతలు కేటాయించామని మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు వివరించారు. సభావేదిక వద్ద ఫోటో ఎక్సిబిషన్, ముఖ్యమంత్రి తో గ్రూపు ఫోటో ఏర్పాటు, కళాజాత, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు ఉంటాయని తెలిపారు. సభ ప్రాంగణంలో సీటింగ్ ఏర్పాటు, నీటి వసతి, ప్రజలు కూర్చునే ఎంక్లోజర్ లు వాటి మేనేజ్మెంట్, వాటికి స్టికరింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు, ఎల్ఈడి బ్యాక్ డ్రాప్, నిరంతర విద్యుత్ సరఫరా, స్టాండ్ బై జనరేటర్ ఏర్పాటు, మొబిలైజేషన్, శానిటేషన్,మెడికల్ క్యాంపు ఏర్పాటు, అంబులెన్స్, 108, శిలాఫలకాలు తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ తరపున ఎస్పీ గారు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గూడూరు కిరణ్ కుమార్, ఎస్డిసి శ్రీనివాసులు, విధులు కేటాయించబడిన జిల్లా అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏమిచ్చి ఋణం తీర్చుకుంటాం

(మొదటి పేజీ తరువాయి) తెలిపారు. రాష్ట్రంలో మళ్ళీ మనం 175 కి 175 సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధివైపు అలాగే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈరోజు జబర్దస్త్ దూరమయ్యాననే బాధ నాకు ఎప్పుడు ఉంటుందని ఆవేదన తో అన్నారు. జబర్దస్త్ వారికి దూరమైనా నా పుట్టినరోజు సందర్భంగా వారి ప్రేమను, ఆశీర్వాదాలు మనకు అందించి ఈరోజు ఈ యొక్క బర్త్ ఫంక్షన్ కలర్ఫుల్ చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నానని చెప్పారు. తన మొదటి సినిమాలో పాట పాడిన ప్రముఖ గాయకులు మనో గారితో తన జ్ఞాపకాలను పంచుకున్నారు ఈ జన్మదిన వేడుకలలో మంత్రి అంబటి రాంబాబు టీటీడీ చైర్మన్ కరుణాకర రెడ్డి తమిళనాడు నాయకులు దిండిగల్ లియోని ప్రసంగించారు. వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అలరించాయి.

జాగ్రత్తగా చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి) దరఖాస్తులను పరిశీలి ంచాలని అన్నారు.. బూత్ లెవెల్ ఆఫీసర్స్ తో కలసి అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని అన్నారు. మరణించిన వారి ఓట్ల తొలగింపు, ఓటర్ల చేర్పులు తదితర విషయాల్లో ప్రజల నుండి వచ్చిన క్లైమ్ల విషయంలో చాలా జాగ్రత్తగా పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ వెంకటరమణ, రెవెన్యూ అధికారులు కే.ఎల్.వర్మ, సేతు మాధవ్, సెక్టోరల్ ఆఫీసర్స్, సూపర్ వైజర్లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సదుంలో బైకు దొంగల హల్చల్

విశాలాంధ్ర -సదుం : సుమారుగా 12.30 గంటలకుల తిమ్మానాయన పల్లి పంచాయతీ, సదుం మండలం కొర్లకుంట వారి పల్లికి చెందిన వై. జయరామయ్య, మల్లయ్య అను అతను సదుం లో షాపింగ్ కోసం వచ్చాడు ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ లో వచ్చి అతని చొక్కా గురించి అడుగుతూ జేబులో ఉన్న 5000/- రూపాయలు దొంగలించగా అతను దాన్ని గుర్తుపట్టి వారిని పట్టుకొనగా అందులో ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. పారిపోయిన వ్యక్తులు 5000/- రూపాయలు ఎత్తుకెళ్లారు. మూడవ వ్యక్తిని పట్టుకొని వారి వివరాలు విచారించగా రాయత్ అలీ హుస్సేన్ మరియు పారిపోయిన వ్యక్తులు ఆరిఫ్, మహమ్మద్, కలికిరి కి చెందినవారుగా గుర్తించి మరియు వారు వదిలేసిన పల్సర్ బండిని స్టేషన్ తీసుకుని వచ్చి ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది.

చౌడేపల్లిలో అండర్ 17 బాల బాలికల

కబడ్డీ పోటీలు విరాళాలు సేకరణ

విశాలాంధ్ర - చిత్తూరు: చౌడేపల్లిలో నిర్వహించబోతున్న అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలకు దామోదర్ రాజుగారు ఒక లక్ష రూపా యలు విరాళం అందజేయడం జరిగింది.చౌడేపల్లిలో నిర్వహించబో తున్న అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలకు మన అబ్జర్వర్ కొడుకు యశ్వంత్ రాజు 75000 రూపాయలు విరాళం అందజేయడం జరిగింది .చౌడేపల్లిలో నిర్వహిం చబో తున్న అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలకు పూల వేణు 20000 రూపా యలు అందించడం జరిగింది.చౌడేపల్లి లో నిర్వహించబోతున్న అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలకు డాక్టర్ కుమార్‌రాజా 200 00 విరాళం అందజేయడం జరిగింది.చౌడేపల్లిలో నిర్వహించబోతున్న అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలకు కడియాల హరిబాబు 20000 విరాళం అందజేయడం జరిగింది.చౌడేపల్లి లో నిర్వహించబోతున్న అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలకు కడియాల సుబ్రహ్మ ణ్యం 10000 విరాళం అంద జేయడం జరిగింది.చౌడేపల్లి గ్రామంలో నిర్వహించు అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీ లకు గాను ఒకరోజు భోజనం ఖర్చుల నిమిత్తం మోహ న్ రెడ్డి..శ్రీనివాసరెడ్డి, హను మంతరెడ్డి మిత్రబృందం ఒక లక్ష యాభై వేల రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్వీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులోని ఎస్వీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటే శ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వి. వరప్రసాద్ ఆదేశాల మేరకుఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు వివిధ రంగాలకు చెందిన 19 బహుళ జాతీయ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. 8వ తరగతి నుండి ఎస్ఎస్ సి, ఇంటర్మీడియేట్, డిప్లొమా, డిగ్రీ, బిటెక్, పిజిలో ఉత్తీర్ణత కలిగి, 18 నుండి 40 ఏళ్ల లోపు యువత ఇంటర్వ్యూలకం హాజరుకావచ్చన్నారు. ఈ జాబ్ మేళాలో అర్హత సాధించిన యువతకు నెలకు కనీస జీతం రూ. 13 వేల నుంచి 30 వేల వరకూ వివిధ రకాల కంపెనీలలో ఉద్యోగ నియామకాలు కల్పిస్తారన్నారు.ఈ జాబ్ మేళాకు హాజరయ్యే యువకులు ఆధార్ కార్డ్ జిరాక్స్, దరఖాస్తులు, జిరాక్స్ సర్టిఫికేట్స్ తప్పని సరిగా తీసుకొని రావాలన్నారు. మరిన్ని వివరాలకు నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎస్. శ్యామ్ మోహన్ సంప్రదించాలని కోరారు.

వైభవంగా నాగుల చవితి

------ మహిళా భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు ------

విశాలాంధ్ర - గూడూరు : నాగుల చవితి సందర్భంగా గూడూరు పట్టణంలోని శివాలయంలో నాగేంద్ర పుట్ట వద్ద భక్తులు పాలాభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కోర్టు ఆవరణలో ఉన్న పాము పుట్ట వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రసాదాలు ఏర్పాటు చేసే మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సజ్జలు, బియ్యపు పిండి, బెల్లంతో తయారు చేసిన ప్రత్యేక నైవేద్యం పూజల అనంతరం భక్తులకు పంచిపెట్టారు. నాగులచవితితో శివాలయం మహిళా భక్తులతో కిటకిటలాడింది.

ఘనంగా చవతి వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: నాగుల చవతి వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం మండలంలో నాగులమ్మ ఆలయాలు భక్తులతో కిటకిట లాడింది. ఈ సందర్భంగా చిత్తూరు–పుత్తూరు జాతీయ రహదారిపై ఆర్కేవీబీపేట సమీపంలో వెలసి ఉన్న నాగాల మ్మ పుట్ట వద్ద మహిళా భక్తులు పుట్టకు నూలు చుట్టి కోడిగుడ్లు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేపట్టారు. అదే విధంగా అమ్మవారికి ఇష్ట ప్రసాదమైన సజ్జలు, సూగులతో కూడిన ప్రసాదంతో పాటు, నల్లగాజులు సమర్పించి కర్పూర హార తులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. మొక్క బడులు ఉన్న భక్తులు అమ్మవారికి కానుకలు సమర్పించారు. అలాగే యువత ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. అదే విధంగా స్కందపు ష్కరిణీ సమీపంలో వెలసి ఉన్న శ్రీరాజరాజేశ్వరీ దేవీ ఆలయ అవర ణంలో వెలసి ఉన్న 16 అడుగుల పుట్టకు కార్వేటినగరం వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి.మొక్కులు తీర్చుకున్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు వకృత్య పోటీలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని శు క్రవారం ఉదయం 56 గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయంలోని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన వకృత్య పోటీలు కార్యక్రమంలో గ్రంథాలయ జరిగినది ఈ పోటీలో పుత్తూరు నందలి ఎం పి యు పి స్కూల్ కాపోజిట్ జడ్పీ హైస్కూల్ ఉన్నత బాలికలు నుండి విద్యార్థులు పాల్గొనడం జరిగింది గ్రంథాలయం అధికారి కె. మీనా కుమారి వారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ఉన్నత బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మురళీకృష్ణ ప్రధానోపాధ్యాయులు మల్లిక పలు పాఠశాలలో నందు ఉపాధ్యాయులు మరియు గ్రంథాలయ సిబ్బంది సుజాత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మా పొలాలకు, స్మశానవాటికకు దారివ్వండి

---- నాంచారంపేట దళిత కాలనీలో నిరసన ----

విశాలాంధ్ర - చిల్లకూరు : చిల్లకూరు మండలం పెంటపాడు, ముత్యాలపాడు రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ పొలాలకు, వరవ కాలువకు నిత్యం తమ సొంత పనుల నిమిత్తం వెళ్లే దారి మార్గాల్లో అడ్డుగా కంచె వేసి వెళ్లేందుకు వీలు లేకుండా కొందరు భూస్వాములు గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్.ఎం. భాష ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 89, 94, 96, 97, 98, వెళ్ళే దారి, సమీపంలో కొందరు భూస్వాములు భూములకు కంచె వేయడంతో గిరిజనులు చేపల వేటకు చెరువుకు వెళ్లాలన్నా, పశువులను మేతకు తోలుకువెళ్లాలన్నా, తమ పొలాల్లోకి వెళ్లేందుకు దారి లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మశానానికి వెళ్లే దారిని సైతం మూసివేసి కంచె వేశారని అన్నారు. ఆక్రమణదారులకు అధికారులు అండగా నిలుస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. పలుమార్లు అధికారులకు అర్జీలు సమర్పించిన సమస్యలపై స్పందించలేదన్నారు. స్పందనలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆక్రమణదా రులకు భయపడేది లేదన్నారు. అధికారుల కాళ్లు పట్టుకుంటాం మాకు న్యాయం చేయాలంటూ వారు గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని
విజయవంతం చేయండి

----- టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి -----

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఈ నెల 19వ తేది ఉదయం 9 గంటల కు రేణిగుంట వై కన్వర్షన్ నందు జరుగు బిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురువారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగిన సమావే శంలో గురవారెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం నందు పార్టీలో ఉన్నటువంటి వివిధ స్థాయిలో ఉన్నటువంటి బీసీ నాయకులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని బీసీ వర్గాలకు బిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం కాలంలో బీసీలను నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో బీసీల కొరకు 32వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను బీసీ వర్గాలకు అభివృద్ధి సంక్షేమానికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈరోజు వైసిపి ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్ళించి బీసీల అభివృద్ధికి గండి కొట్టారన్నారు. అదేవిధంగా బీసీల వర్గాలకు సబ్సిడీ రుణాలను కార్పొరేషన్ ద్వారా అందించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని, ఈరోజు వైసిపి ప్రభుత్వం సబ్సిడీ రుణా లు స్వస్తి పలికి బిసి వర్గాలను ఆర్థికంగా అణగతొక్కడం ఈ ప్రభుత్వా నికి చెల్లి ంది అన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా చంద్ర బాబునాయుడు ఆదరణ పథకం ద్వారా పనిముట్లను అందిం చడం జరిగిందని, మరి ఈ వైసీపీ ప్రభుత్వంలో పనిముట్లను అందిం చకుండా కుల వృత్తులను ప్రోత్సహించకపోవడం, ఆ పనిముట్లను గోడౌన్ లోకి పరిమితి చేసి బీసీ వర్గాలను ఆదుకోకపోవడం బాధాకరం అన్నారు. వైసిపి ప్రభుత్వం బీసీల మీద అక్రమ కేసులను నమోదు చేసి జైలుకు పంపించడం ఈ వైసీపీ ప్రభుత్వానికి చెల్లింది అన్నారు. చంద్రబాబు నాయుడు బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి బీసీలకు ధైర్యం కల్పిస్తు న్నారన్నారు. ఈ అంశాలపై చర్చించే దాంట్లో భాగంగా ఈ నెల 19వ తేదీ జరిగే రౌండ్ టేబుల్ బీసీ సమావేశంలో చర్చించడం జరుగుతుందని, ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయిలో బీసీ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ లాంటి నాయకులు హాజరవుతున్నారన్నారు. సమావేశంకు సోదర సోదరీమణులు అందరూ హాజరై విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీసీ నాయకులు మిన్నాల్ రవి మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ జరుగు సమావేశానికి బీసీ సోదరులందరూ పాల్గొని మన అందరం పడుతున్న ఇబ్బందులను చర్చించుకుని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ కార్యదర్శి రేణుకా దేవి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నిధులు విధులు లేనటువంటి కార్పొరేషన్లు ప్రవేశపెట్టి కుర్చీలను లేకుండా చేసి బీసీ సోదరులకు సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా మోసం చేయడం జరిగిందన్నారు. ఇటువంటి ప్రభు త్వాన్ని సాగనంపడానికి బీసీ సోదరులందరూ ఐక్యం కావాలన్నారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి నెమలూరు బుజ్జి మాట్లాడుతూ 19 వ తేదీ జరుగు సమావేశానికి బీసీ సోదరులు అం దరూ హాజరై ఈ వైసీపీ ప్రభుత్వం బీసీ వ్యతిరేక నిర్ణయాలను చర్చించి ఈ వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి బీసీ సోదరులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డితోపాటు రాష్ట్ర వన్నె రెడ్డి సాధికారిక సభ్యులు మిన్నల రవి, రాష్ట్ర బీసీ కార్యదర్శి రేణుకా దేవి, రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యనిర్వాహ కార్యదర్శి నెమల్లూరు బుజ్జి, రాష్ట్ర యువత నాయకులు ప్రతాప్, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి ఉమేష్ రావు మోరే, పార్లమెంట్ బీసీ నాయకులు ఎమ్మెస్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రాఘవులు, నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, ఏర్పేడు, తొట్టంబేడు మండల బీసీ అధ్యక్షులు మునిరెడ్డి, సురేంద్ర యాదవ్, సీనియర్ బీసీ నాయకులు రామ చంద్రయ్య, వెంకట ముని, చింత గింజల సునీల్, మురళి, ముని సుబ్బారెడ్డి, మణికంఠ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ ఇండ్ల మంజూరులో ఎస్సీలకు మొండి చెయ్యి

- ఒక్కసారి టిడిపి ఎమ్మెల్యేగా పులివర్తి నానికి అవకాశం ఇవ్వండి: పులివర్తి వినీల్

విశాలాంధ్ర - చంద్రగిరి: ఎస్సీలను వైసిపి ప్రభు త్వం అన్ని విధాల దగా చేస్తున్నదని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు, యువ నాయకుడు పులివర్తి వినీల్ ఆరోపించారు. "మీ ఇంటికి మీ పులివర్తి నాని" "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం వినీల్ చంద్రగిరి మండలంలోని ఐతేపల్లి ,అగరాల హరిజనవాడ ఎస్సీ కాలనీలో ఆయన ఇంటింటికి తిరిగి తెలుగుదేశం చేపట్టబోయే భవిష్యత్ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామాలకు చేరుకున్న వినీల్ తో పాటు టిడిపి నాయకులకు, యువత,మహిళలు ప్రేమ పూర్వక అపూర్వ స్వాగతం పలికారు. యువ నాయకుడు తమ గ్రామాలకు రావటం ఎంతో శుభసూచికంగా గ్రామ స్తులు అభివ ర్ణించారు. తమ భవిష్యత్తుతో పాటు బిడ్డల భవిష్యత్తును కూడా చెడుపుకు న్నామని వినీల్ ముందు పలువురు దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాలలో నేటి పాలనా కాలం పూర్తిగా కక్షపూరితంగా సాగిందన్నారు. ఇకమీదట ఎన్ని తాయిలాలు ఇచ్చిన తాము మోసపో వటానికి సిద్ధంగా లేమని, తెలుగుదేశం పార్టీకి అఖండ విజయం చేకూర్చే వరకు తాము విశ్రమించబోమని వినీల్ ముందు ప్రతిజ్ఞ బూనారు. అనంతరం వారితో యువ నాయకుడు పులివర్తి వినీల్ మాట్లాడుతూ వైసిపి పాలనలో హరిజన గిరిజన వర్గాలకు ఆదరణ కరువు అవటం ఎంతో బాధాకరమన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని గతంలో ఉప ప్రణాళికల నిధులతో ఎస్సీ ఎస్టీ కాలనీలలో మౌలిక వసతులు కల్పించే వారని, ప్రస్తు తం అవి పక్కదారి పట్టడంతో పూర్తిగా మౌలిక వసతులు కొరవడ్డాయని తెలియజేశారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విదేశ విద్యోన్నతి పథకాన్ని ప్రవేశ పెట్టి దళిత యువతను విదేశాలలో చదువుకోవటానికి పంపారని, ప్రస్తుతం ఆ పథకాన్ని రద్దుచేసి వైసీపీ ప్రభుత్వం దళితులను పూర్తిగా విదేశా విద్యకు దూరం చేసిందని మండిప డ్డారు. 2024 ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పులివర్తి నానికి ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇచ్చి అభివృద్ధి పనులకు నాంది పలుకుదా మన్నారు. హరిజన గిరిజన యువతకు ఉపాధి కల్పించే బాధ్యత నాని తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలోటిడిపి,జనసేననాయకులు,కార్యకర్తలు,మహిళలు,యువత,అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి పాలకులు ఎవరో ప్రజలకు తెలుసు: టిడిపి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గురించి వెంకటగిరి వైసిపి నాయ కులు చేసిన అసత్య ఆరోపణలపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా టిడిపి నాయకుడు పులుకుల రాజేశ్వర రావు మాట్లాడుతూ నేదరుమల్లి కుటుంబాన్ని ఏ ఒక్క టీడీపీ కార్యకర్త కానీ నాయకుడు గాని ఏనాడు విమర్శించలేదని కోట్ల రూపాయల విలువ చేసే స్థలంలో నేదురుమల విగ్రహం ఏర్పాటు చేసినప్పటికిని వెంకటగిరి ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగి వెంకటగిరి అభివృద్ధికి తన వంతు కృషి చేసిన నేదురుమల్లి విగ్రహం ఏర్పాటు చేయడం మంచిగానే భావించి ఏనాడు విమర్శలు చేయలేదని అలాంటిది నిన్న వైసీపీ నాయకులు ఆ పిల్లా దేవి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ పై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని విమర్శించారు పట్టణాధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ టిడిపి జనసేన కూటమి వలన రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీకి పరాభం తప్పదని గ్రహించి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ పై చౌకబారు విమర్శలకు దిగారని ఈ ప్రాంతంలోని బొమ్మిడీ కాలువ అభివృద్ధి కోసం ఏ పార్టీ హయాంలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసునని తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్, తిరుపతి పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి పులుకొల్లు రాజేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి బీరం రాజేశ్వరరావు, రాష్ట్ర యువత కార్యదర్శి కెవికె ప్రసాద్, రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు తాండవ చంద్రారెడ్డి, తిరుపతి పార్లమె ంటు వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పునుగోటి విశ్వనాథం, తిరుపతి పార్లమెంటు కార్య దర్శిమగ్గం వెంకటాచలం, పార్లమెంటు ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రద్దయిన ఆర్టీసీ బస్సులు పునరుద్ధరిస్తాం: నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి నుండి తిరుపతికి వెళ్లే బస్సు ను ఇటీవల రద్దు చేసినారని ఆ విషయాన్ని వెంకటగిరి ప్రజలు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియో జకవర్గ సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియ జేయగా వారు వారితో మాట్లాడుతూ ఈ బస్సును యధా విదంగా కొనసాగే విధంగా చేస్తానని మాట ఇచ్చినారు. ఇచ్చిన మాట ప్రకా రం వెంకటగిరి టు తిరుపతి బస్సును పునః ప్రారంభించిన సంద ర్భంగా వెంకటగిరి ప్రజలు రామ్ కుమార్ రెడ్డిని కలిసి శాలువా కప్పి కృత జ్ఞత తెలియజేశారు. రామ్ కుమార్ రెడ్డి వారితో మాట్లా డుతూ వెంకటగిరి నియోజవర్గంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చిన తీర్చ డానికి ముందు ఉంటానని . ఏ కష్టం వచ్చినా ఎప్పుడైనా నాకు చెప్పవచ్చని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - చిన్నగొట్టిగల్లు : తిరుపతి మదనపల్లి జాతీయ రహదారి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. చిన్న గొట్టిగల్లు మండలం చెట్టేచెర్ల గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి తిరుపతికి వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా భాకరాపేట దగ్గరగల బీవీ రెడ్డి గెస్ట్ హౌస్ వద్ద ఎదురుగా పీలేరు నుంచి తిరుపతి వస్తున్న లగేజ్ వాహనం ఢీకొంది. ప్రమాదంలో గాయ పడ్డ చంద్రశేఖర్ రెడ్డి ,నాగులయ్య ,నాగార్జు నను తిరుపతి రుయాకు తరలించారు. చంద్ర శేఖర్ రెడ్డిని మెరుగును చికిత్స కోసం వేలూరు సీఎం సికి తరలించారు.

ప్రజా సమస్యలపై ఉమ్మడిగా పోరాడుదాం

తెలుగుదేశం,జనసేన పార్టీలోని ప్రతిఒక్కరికి అండగా వుంటాం - వై నాట్ 175 సీట్స్, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తున్నాం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్చంద్రబాబు ఏ తప్పు చేయలేరు, చేయరు అని టిడిపి నగరి నియోజకవర్గ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ తెలిపారు నగరి టీడీపీ కార్యాలయంలో టీడీపీ, జనసేన నాయకులు ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ నగరి ఇన్చార్జి మహేష్, జనసేన నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబును 52 రోజులు రిమాండ్ లో ఉంచారని ఇది కేవలం రాజకీయ కక్షతోనే జరిగిందని తెలిపారు. ప్రజలకు ఉచి త ఇసుక పై కూడా కేసు పెట్టిన దౌర్భాగ్యపు ప్రభుత్వం వైసీపీ నేనని విమర్శించారు.టీడీపీ, జనసేనల కలయికతో ప్రజలు హర్షిస్తునారని, ఆశీర్వదిస్తారని తెలిపారు రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు కరువ య్యాయని, పరిశ్రమలు రావడం లేదని పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లిపోతున్నాయని రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ నాయకుల బస్సుయాత్ర శవయాత్ర లాగా ఉందని తెలిపారు నగరికి ఎన్నికల సమయంలో ఎన్నో వాగ్దా నాలు చేసి నేడు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు పుత్తూరులో జగన్ రెడ్డి ఎన్నికల సమావేశం అప్పుడు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, మరమగ్గ కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పారని, అలాగే మద్య నిషేదం చేస్తామని చెప్పి,నేడు ప్రభుత్వాన్ని మద్యం పై వచ్చే ఆదాయంతో నడిపిస్తున్నారని తెలిపారు.మంత్రి రోజాకు ఊరికి ఒక్క ప్యాలెస్ ఉందని, ఎక్కడక్కడ భూములు కొన్నారని, ఆమెకు అంత డబ్బు ఎలా వచ్చిందని ప్రశ్నిం చారు వైసీపీని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, జనసేన, టీడీపీ కలిసి పోరాటం చేసి నగరిని గెలుచుకుంటామని గాలి భాను ప్రకాష్, జనసేన కో ఆర్డినేటర్ మహేష్ తెలిపారు. ఈకార్య క్రమంలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్,చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య ,సెక్రటరీ ఆర్.బాలాజీ, అధికా ప్రతినిధి ధనంజేయ నాయుడు, తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న,మండల పార్టీ ప్రెసిడె ంట్లు రమేష్ బాబు ,శివకుమార్ రెడ్డి,రమేష్ రాజు,రవికుమార్, జీవర త్నం నాయుడురాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దశరధ వాసు,కె. బాలాజీ,గుణశేఖర్, శ్రీని వాసన్, హేమావతి,బాబు యాదవ్,విజయ్ కుమార్ రెడ్డి ఎ.బాలాజీ ఖాదర్ బాయ్,జ్యోతినాయుడు రొక్కం బాలజి అల్లిముత్తు, నారయణ స్వామి రఫీ మీరా జనసేన నగరి కోఆర్డినేటర్ మహేష్ మెరుపులు ,జిల్లా ఉపా ధ్యక్షుడు బత్తిన మధు బాబు,మండల అధ్యక్షులు స్వామి నాథన్ ,దేవా, ఉపేంద్ర నాగార్జున ,వెంకటముని ,ముని శేఖర్ మరియు శివలింగం సినియర్ నాయకులూ క్రాంతి ,గోపిరాయల్ కృష్ణయ్య ఇతర నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

టీటీడీ ఈవో ధర్మారెడ్డిపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

- టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్

విశాలాంధ్ర- తిరుపతి: టీటీడీలో ఈవోగా ధర్మారెడ్డిని నియమించాక టీటీడీలో " ధర్మ పాలన సాగిస్తున్నాదని టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు పోకల అశోకుమార్ తెలిపారు. దేశంలోనే అతిపెద్ద ధార్మిక సంస్థ అయిన టీటీడీలో ఈవోగా శ్రీవారికి విశేష సేవలు చేసి తరించడంతో పాటు టీటీడీ ఉద్యోగులతో సమపాలన సాగిస్తున్న గొప్ప అధికారి ఈవో ధర్మారెడ్డి అన్నారు. అలాంటి అధికారిపైన టిడిపి నాయకుడు ఆనం వెంకటరమణారెడ్డి నోటికి వచ్చినట్లు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. ఈవోగా ధర్మారెడ్డి వచ్చాక టీటీడీ ఎంతో అభివృద్ధి చెందిందని. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కేవలం రాజకీయ పబ్లిసిటీ కోసం ధర్మారెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. రాజకీయ లబ్ది కోసం చంద్రబాబు మెప్పు పొందేందుకు రాజకీయ బ్రోకర్గా మారిందే నీవే ఆనం అంటూ మండిపడ్డారు. ధర్మారెడ్డి ఈవోగా వచ్చాకా గోశాల అభివృద్ధి, అగరబత్తులు తయారీతో వందల మందికి ఉద్యోగాలు, ఆలయ పునఃనిర్మాణాలు వంటి అనేక గొప్ప కార్యక్రమాలను చేపట్టిన ఘనత ఆయనదేనన్నారు. అలాంటి అధికారిని నోటికి వచ్చినట్టు మాట్లాడడం, అసత్య ఆరోపణలు చేస్తే సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామే చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఢిల్లీ స్థాయిలో పనిచేసి వచ్చిన ధర్మారెడ్డిని విమర్శించే స్థాయి గల్లీ నాయకుడైన నీకుందా ఆనం అంటూ మండిపడ్డారు. మరోసారి ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే శ్రీవారి భక్తులే నీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చ రించారు.

సర్వసభ సమావేశం

14, 15 ఆర్థిక నిధుల మళ్లింపు పై సర్పంచుల ఆవేదన

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం మండల ఎంపీపీ పోలంరెడ్డి .శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం జరిగినది. జిలపాటూరు సర్పంచి కందమూడి శివకుమార్ 14 వ,15వ ఆర్థిక నిధులు గ్రామ సర్పంచ్ రావడం లేదు పక్కదోవ పడుతుందని ఆవేదంతో అడగగా ఎంపీపీ శేఖర్ రెడ్డి మేము పై అధికారులు దృష్టికి తీసుకెళ్తాము మీ సమస్య కచ్చితంగా తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. శివయ్య విద్యుత్ శాఖ అధికారులు అడగగా మా పంచాయతీ విద్యుత్ చార్జీలు ఎంత వస్తుందో బిల్లు ఇవ్వండి ఎంత కట్టాలో బిల్లు ఇస్తే మేము కచ్చితంగా మీకు పంచాయతీ తరపున బిల్లు కడతామని తెలియజేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ దళారులు లేని వ్యవస్థ,ప్రతి సంక్షేమ పథకము ప్రజల వద్దకే నేరుగా చేరేటటువంటి గ్రామ స్వరాజ్య ప్రతిరూపాన్ని జగనన్నపాల నలో చూస్తున్నామని కొనియాడాడు, జడ్పిటిసి నన్ను ప్రిస్కిల్లా మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజల వద్దకే పాలనలో, ప్రజలకు అన్ని రంగాల్లో అన్ని విధాల ఉపయోగపడేలా అన్ని శాఖల అధికారులు సహకరించాలని అధికారులను కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు , ప్రత్యేక అధికారి వేణుగోపాల్, డిప్యూటీ తాసిల్దార్ ముని కిరణ్ , వైస్ ఎంపీపీ బెల్లపు రవిరెడ్డి, అన్ని శాఖల అధికారులు ,ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్‌కు పితృవియోగం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గెడిపూడి విజయ కుమార్ తండ్రి గెడిపూడి పరంధాములు నాయుడు (82) అనారోగ్యంతో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. పరంధాములునాయుడు మృతి పట్ల పలువురు సంతాపం తెలియచేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు. పరంధాములునాయుడు అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు పట్టణంలోని ఎన్టీఆర్ పార్క్ ఎదురుగా జరుగుతాయని ఆయన కుటుంబ సభ్యులు తెలియచేశారు. కాగా పరంధాములునాయుడు పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా కవి సమ్మేళనం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయము శ్రీకాళహస్తి నందు జరుపుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమమునకు ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు విచ్చేసి పూజాకార్యక్రమము నిర్వహించి ప్రారంభించారు. సందర్భంగా కవులు పి.గురునాథం, ఇ.ఆనందయ్య, పి.మునిసుబ్బా రెడ్డి ఆంధ్ర మహాభాగవతం రచయిత బమ్మెర పోతన, ఆదికవి నన్నయ్యభట్టు, గురజాడ అప్పారావు, జంధ్యాల పాపయ్య శాస్త్రి వంటి కవుల గురించి వివరించారు. తదుపరి వారి కవితలు వినిపించినారు. అనంతరం అతిథులను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలను శ్రీకాళహస్తి గ్రంథాలయ అధికారిణి ఎన్.ఎస్.లావణ్య, తొట్టంబేడు గ్రంథాలయ అధికారి ఎ.హరిక్రిష్ణ అందించారు. ఈ కార్యక్రమములో రిటైర్డ్ గ్రంథాలయ అధికారి బి.చెంచురెడ్డి గ్రంథాలయ సిబంది, పాఠకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళలకు రక్షణ సాధ్యం -బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగు దేశం పార్టీతోనే మహిళలకు రక్షణ సాధ్యమని ఆ పార్టీ మహిళా నేత బొజ్జల రిషితారెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని ఏడవ వార్డులో శుక్రవారం 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రిషిత రెడ్డి దంపతులకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. వారు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ పూర్తిగా కరువైందన్నారు. నిత్యం ఏదో చోట మహిళలపై అత్యాచారాలు, హత్యలు, వేధింపులు జరుగుతూనే ఉన్నాయన్నారు. మహిళల రక్షణ కోసం ప్రవేశ పెట్టిన దిశ చట్టం కాగితాలకే పరిమితమైందన్నారు. టీడీపీ హయాంలో మహిళలకు ఎంతో రక్షణ ఉండేదన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంఛార్జి కంఠా రమేష్, యూనిట్ ఇంఛార్జి రామమూర్తి, కళత్తూరు కుమార్, నింద్ర సుధాకర్, సుబ్రహ్మణ్యం, చంద్ర, ప్రకాష్, కిరణ్, ఘని, నరసింహులు, కృష్ణ కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

దాతలకు వైకుంఠద్వార దర్శనం, బస వివరాలు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి డిసెంబరు 23 నుండి జనవరి ఒకటో తేదీ వరకు టీటీడీ ట్రస్టులు, స్కీముల దాతలకు కల్పిస్తున్న ప్రయోజనాల వివరాలు ఇలా ఉన్నాయి.ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలను రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. దాతలందరికీ జయవిజయుల వద్ద నుండి మహాలఘు దర్శనం కల్పిస్తారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సామాన్య భక్తులకు పెద్దపీట వేయడంలో భాగంగా వైకుంఠ ఏకాదశి రెండు రోజుల ముందు నుండి ద్వాదశి వరకు అనగా డిసెంబరు 21 నుండి 24వ తేదీ వరకు, అదేవిధంగా డిసెంబరు 30 నుండి 2024, జనవరి ఒకటో తేదీ వరకు దాతలకు, వారి సిఫార్సు లేఖలతో వచ్చే వారికి గదుల కేటాయింపు ఉండదు.

ముక్కంటి సేవలో నగర పాలక కమిషనరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం తిరుపతి నగర పాలక కమిషనరు హరిత కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్ వీరికి స్వాగతం పలికారు. హరిత దంపతులు మొదట రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. బుల్లెట్ జయశ్యామ్ రాయల్ వీరికి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు మృతి

విశాలాంధ్ర - చిన్న గొట్టిగల్లు: మండలం చిట్టెచర్ల గ్రామపంచాయతీ సిరిగలవారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సిరిగల రాజన్న మృతిచెందారు. విషయం తెలుసుకున్న టిడిపి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ,మరియు చిన్న వట్టిగల్లు మాజీ జెడ్పిటిసి సభ్యులు మోహన్ రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి రాజన్న పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

జనసేన నేత వినుత హత్యకు కుట్ర..? పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా హత్యకు కుట్ర జరిగిందని ఆ పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు పథకం ప్రకారం హత్య చేయడానికి ప్రయత్నించారని వినుత శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులకు గురువారం రాత్రి ఫిర్యాదు చేశారు. తాము ప్రయాణిస్తున్న కారు టైరుకు బోల్టులు తీసేసి హత్య చేయడానికి పథకం వేశారని వినుత తన ఫిర్యాదులో ఆరోపించారు. గతంలో కూడా తమ కారుపైనే కాకుండా తమపై దాడి చేశారని ఆమె గుర్తు చేశారు. రాజకీయంగా ఎదుగుతున్న తనను అంతమొందించడానికే ఇలా చేశారని వినుత పేర్కొన్నారు. తమ కారు బోల్టులు తీసేశారని కొందరు ఫోటో తీసి వాట్స ప్ చేయడంతో తాము ఆర్డీవో కార్యాలయంకు వెళుతూ వాహనం ఆపి చూస్తే మూడు బోల్టులు తీసేశారని చెప్పారు. ఇది గమనించకుండా మరో 30 లేదా 40 కిలోమీటర్లు వాహనంలో వెళ్లి వుంటే తాము ప్రమాదానికి గురి అయ్యే వారమని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తాము చేస్తున్న పోరాటాన్ని జీర్ణించుకోలేక... తమను ధైర్యంగా ఎదుర్కోలేక ఇలా పిరికిబందల్లా తమను హత్య చేయడానికి కుట్ర పన్నుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు విన్నవించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి రెండవ పట్టణ సిఐ మల్లికార్జున మాట్లాడుతూ కారుకు బోల్టులు తొలగించిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా ప్రయాణించే వాహనానికి బోల్టులు తొలగించడం చర్చనీయాంశంగా మారింది.

ప్రశాంతంగా సాగిన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - యర్రావారిపాలెం: యర్రావారిపాలెం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ శివలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు యర్రావారిపాలెం మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తుడా నిధులు దాదాపు 40 కోట్ల రూపాయలతో గ్రామాలను అభివృద్ధి చేశాం తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిచెప్పారు హౌసింగ్ బిల్లుల జాప్యంపై అధికారులపై మండిపడ్డ బోడేవాండ్లపల్లి సర్పంచ్ మధు, ఉస్తికాయలపెంట సర్పంచ్ రమేష్,అంగన్‌వాడీ కేంద్రాలలో కొడిగుడ్ల సైజ్ తగ్గిందని ఐసీడీఎస్ అధికారులను నిలదీసిన సభ్యులు, దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రతి గ్రామంలో అభివృద్ధి చెవిరెడ్డి మార్కు కనబడుతోంది, చెవిరెడ్డి హెల్త్ క్యాంపుల ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్యపరీక్షలు చేయడం మంచి తరుణం ఎంపీపీ శివలక్ష్మితెలియచేసారు మండలంలో జరగని అభివృద్ధి గ్రామీణ ప్రాంతాలలో నాలుగేళ్లలో జరిగింది, ప్రతిపక్షాల విమర్శలకు పట్టించుకోవాల్సిన అవసరం లేదు, డిబేట్ కు వచ్చి అభివృద్ధి జరగలేదని నిరూపించండి, రాజకీయ సన్యాసం చేస్తాం: ప్రత్యేక ఆహ్వానితులు చెంగల్ రెడ్డిచెప్పారు ప్రభుత్వానికి, ప్రజలకు వారదులుగా మేము పనిచేస్తున్నాం సమస్యలు పరిష్కారం కోసం అధికారులను అడుగుతున్నాం, తప్పుగా బావించకూడదు: జడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి తెలిపారు.

రేపు శ్రీవారి ఆలయంలో పుష్పయాగం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో నవంబరు 19 ఆదివారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. నవంబరు 18న శనివారం సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహిస్తారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. ఆర్జిత సేవలు రద్దు పుష్పయాగం సందర్భంగా సాయంత్రం సహస్ర దీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పంచమీ తీర్థం సందర్భంగా తిరుమల నుండి సారె తీసుకెళ్లాల్సి ఉన్నందున ఉదయం సుప్రభాతం, తోమాల, అర్చన ఏకాంతంగా నిర్వహిస్తారు. నవంబరు 19న పుష్పయాగం రోజున కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జితసేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం



విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పొయ్యిలో శుక్రవారం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. తొట్టంబేడు ఎంపీపీ ఉన్నం నిర్మల, వైసీపీ నేత వాసుదేవ నాయుడు దంపతులు ప్రతి యేటా అయ్యప్ప స్వామి మొక్కుబడి సందర్భంగా అన్నదానం నిర్వహిస్తూ ఉంటారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా అన్నదానం చేశారు. మొదట అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం వంద మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నం చరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లపై అవగాహన

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఎల్ఏల శిక్షణ సమావేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్ చార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై..బి ఎల్ఎ లకు బోగస్ ఓట్లపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూనేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొందని తెలిపారుబి ఎల్ ఏలు ప్రతి ఒక్కరూ బోగస్ ఓట్లను తొలగించి వైస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారువై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి.ప్రతి ఓటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే పడేలా బిఎల్ఎ లు కృషి చేయాలని తెలిపారుఏపీకి మరోసారి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతిఒక్కరు కష్టించి పనిచేయాలని సూచించారు.

నాయుడుపాలెం భూములపై దళిత బహుజనులకు హక్కు కల్పించాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : దక్కిలి మండలం లింగసముద్రం గ్రామపంచాయతీ నాయుడుపాలెం గ్రామంలోని రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెంబరు 209 పశువుల మేత పోరంబోకు భూమిగా నమోదు కాబడి ఉన్నది అయితే ఈ సర్వే నెంబర్ కు ప్రక్క ఉన్న సొంత పట్టాదార భూములు కలిగిన రైతులు ఇదే అదనగా పశువుల మేత ప్రభుత్వ భూమిని రాత్రికి రాత్రి యంత్రాలతో దురాక్రమంగా ఆక్రమించి లక్షల రూపాయిలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారు అని దీనిపైన ఆ గ్రామంలో ఉన్న దళిత బహుజన రైతులు భూ ఆక్రమాలకు వ్యతిరేకంగా భూమి లేని దళిత బహుజనలకు ఆ భూములపై హక్కు కల్పించాలని సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకోవడం జరిగి నది అని తెలియడంతో ఈరోజు ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య ఆధ్వర్యంలో ఆక్రములకు గురైన భూములను దళిత బహుజనులు హక్కు కల్పించాలని కోరుతున్న భూములను పరిశీలించడం జరిగిన సంఘటనపై స్థానిక దళిత బహుజన లను సమాచారం అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక గద్దల మునెయ్య మాట్లాడుతూ నాయుడుపాలెం గ్రామంలో తరాల నుండి వ్యవసాయ కూలీలు ఉంటున్న దళిత బహుజనులకు ఈ ప్రభుత్వ భూములపై హక్కు కల్పించాలి అదేవిధంగా చట్ట విరుద్ధంగా ప్రభుత్వ భూమి దురాక్రమం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమస్య పరిష్కారం లేని పక్షంలో దళిత బహుజన ఆధ్వర్యంలో నాయుడుపాలెం దళిత బహుజనుల భూసమస్యను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సామాజిక విప్లవకారుడు మాన్య శ్రీమ ందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకొని పోవడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజా సంఘాల వేదిక నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ కే రఫీ. గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ ఈవోగా కేఎస్ రామారావు

---- చంద్రశేఖర్ ఆజాద్ కు చెక్ ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారిగా కేఎస్ రామారావును నియమిస్తూ రాష్ట్ర దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్నవరం ఆలయ ఈవోగా పని చేస్తున్న చంద్రశేఖర్ ఆజాద్ ను శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి బదిలీ చేస్తూ ఈ నెల 15వ తేదీ బుధవారం దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకాళహస్తికి రావడం ఇక్కడి అధికార నేతలకు ఇష్టం లేదు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముక్కుసూటిగా వ్యవహరించే అధికారిని ఆలయ ఈవోగా నియమిస్తే తమకు ఇబ్బందులు ఎదురవుతాయని అధికార పార్టీ నేతలు భావించారు. అందుకే ఆఘమేఘాలపై విజయవాడకు వెళ్లి చక్రం తిప్పారు. చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకాళహస్తికి రాకుండా అడ్డుకున్నారు. ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా దేవదాయశాఖ కమిషనరు కార్యాలయంలో రిపోర్టు చేయమని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్నవరం ఈవోగా కె.రామచంద్రమోహన్ ను నియమించారు. ఇక విజయవాడ కనకదుర్గ ఆలయ కార్యనిర్వహణాధికారిగా పని చేస్తున్న కేఎస్ రామారావుకు ముక్కంటి ఆలయానికి పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) ఇచ్చారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కేఎస్ రామారావు దుర్గగుడి ఈవోగా కొనసాగుతూనే... శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు చూడనున్నారు. ముక్కంటి ఆలయ ఇన్ ఛార్జి ఈవోగా ఉన్న కేవీ సాగర్ బాబును అనంతపురం జిల్లాలోని కసాపురం ఆంజనేయస్వామి ఆలయ ఈవోగా బదిలీ చేశారు. కాగా కేఎస్ రామారావు నేడో రేపో ముక్కంటి ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు.

వైయస్సార్ పార్టీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి

టిడిపి, జనసేన కార్యకర్తలు సిద్ధం కావాలి

- నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, జనసేన నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

విశాలాంధ్ర- పుంగనూరు:మండలంలోని ఈడిగపల్లి సమీపాన ఉన్న భీమనేని ఫంక్షన్ హాలు నందు శుక్రవారం రోజున టిడిపి జనసేన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సిరి వేలు గంగాధర్ రాయల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా చల్లా రామ చంద్రారెడ్డి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రాక్షస పాలనను అంతమొందించడం కోసం టిడిపి జనసేన కార్యకర్తలు సిద్ధం కావాలని ఇప్పటినుండే యుద్ధం ప్రకటించి ప్రజల లోకి వెళ్లి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు రాక్షస పాలనను తరిమి కొట్టడం కోసమే నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ కలిసి పోటీకి సిద్ధం కావడం జరిగిందన్నారు ఇరు పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు సమన్వయం చేసుకొని ఎలాంటి విభేదాలు లేకుండా ముందుకు సాగాలని సూచించారు తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి ద్వారా కోట్లు సంపాదించి పార్టీని పెట్టి ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ చూసినా ప్రజల పైన దళితులపైన మైనార్టీల పైన దాడులు చేయడం తప్ప ఏ ఒక్క మంచి పని చేసిన పాపాన పోలేదన్నారు అంతేగాక అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇసుక మద్యం క్వారీలు ప్రభుత్వ భూములు దోచుకోవడం తప్ప ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదన్నారు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి జనసేన పార్టీ నాయకుల పై అక్రమ కేసులు పెట్టి వారి కుటుంబాలను తీవ్ర ఇబ్బందికి గురి చేసి వేధించడం జరిగిందన్నారు అయినా ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు ఎక్కడ కూడా వారి మనోధైర్యం కోల్పోకుండా పార్టీలకు అండగా నిలబడడం జరిగిందన్నారు అక్రమ కేసులు ద్వారా ఇబ్బంది పడిన వారికి ఇరు పార్టీల అధినేతలు అండగా నిలబడి మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు పుంగనూరు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాదాపు టిడిపికి చెందిన 1500 మంది పైన అక్రమ కేసులు పెట్టి వేధించడం జరిగిందని ఇలా 5000 మంది పైన కేసులు పెట్టిన భయపడేది లేదని హెచ్చరించారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి జనసేన ఉమ్మడి కూటమికి ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు ముఖ్యంగా ఓటర్ల జాబితా మూసాయిదా పై ఇరు పార్టీల నేతలు కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టి ఇప్పటినుండే దొంగ ఓట్ల తొలగింపుకు కృషి చేయాలన్నారు 2024 ఎన్నికల్లో ఏదో విధంగా గెలవాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు అస్త్రాలు ప్రయోగించడం జరుగుతుందన్నారు ధనము దౌర్జన్యం దొంగ ఓట్ల తో అధికారంలోకి రావాలని వైయస్సార్ పార్టీ ప్రభుత్వం చూస్తుందన్నారు ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడ్డానికి రాష్ట్ర భవిష్యత్తు కోసం ఇరు పార్టీల అధినేతలు కలిసి పని చేయడం జరుగుతున్నదని నియోజవర్గంలో వాడవాడల ఇంటింటా ప్రచారం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ భాస్కర్ యాదవ్ జనసేన వీర మహిళ సుభాషిని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ముల్లంగి వెంకటరమణ టిడిపి సీనియర్ నాయకులు రామ్నాథ్ నాయుడు రాష్ట్ర బిసి కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష రాష్ట్ర క్రిస్టియన్ సెల్ నాయకులు పోలీస్ గిరి టిడిపి సీనియర్ నాయకులు సివి రెడ్డిఇరు పార్టీల ముఖ్య నేతలు ఇరు పార్టీల మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని సేవలో ఏపీ సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్

విశాలాంధ్ర ఐరాల : స్వయంభు వరసిద్ది వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్ర ప్రదేశ్ సి .ఆర్ .మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా శుక్రవారం కాణిపాకం విచ్చేశారు. వీరిని ఆర్డీవో చిన్నయ్య, డి .ఐ. పి. ఆర్.ఓ. పద్మజ పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. వీరిని ఏఈఓ రవీంద్రబాబు స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుశీల, పర్యవేక్షకులువాసు,టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని యువత నడిపించాలి

విశాలాంధ్ర - గంగవరం:యువత ప్రజాస్వామ్యం నడిపించాలని డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి ప్రసన్న అన్నారు. శుక్రవారం మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. యువత ఓటు ఆయుధంతో సంక్షేమ ప్రభుత్వంతో దేశభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కోరారు. విద్యార్థులు ఓటు హక్కు పై తల్లి తండ్రులతో పాటు సమాజానికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండ్ రవీంద్రబాబు, చైర్మన్ సునీల్, అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి, లక్ష్మీకాన్త రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ సంఘాల సమావేశం జయప్రదం చేయండి

- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: రేణిగుంట మండల కేంద్రంలోని వై కన్వెన్షన్ హాలులో ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం సమావేశం జయప్రదం చేయాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడు తోందన్నారు. బీసీ కుల సంఘాలు ఆయా కుల వృత్తులు ప్రదర్శన చేస్తారన్నా రు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర, తిరుపతి జిల్లా ఇన్చార్జ్ బీద రవిచంద్ర హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమా వేశానికి రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల నుంచి బీసీ కులం వారు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం : స్వరూపానంద స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సాయిమాతా సేవా ట్రస్టు సభ్యుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాజుపేట పంచాయతీ యానాది కాలనీ మరియు పంద్యాల మడు గు గ్రామ పంచాయతీ పరిధిలోని యానాది కాలనీ లకు చెందిన సుమారు 250 నిరుపేద కుటుంబాలకు పంచెలు, చీరలు, దుప్పట్లు, మరియు బియ్యం, పప్పులు, వంట నూనె, కూరగాయలు, చక్కెర , తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిమాతా సేవా ట్రస్టు సభ్యుల జగదీష్ మాటా డుతూ ప్రతి సంవత్సరం నాగుల చవితి పండుగ రోజున స్వామి వారి జన్మదిన వేడుకలను అనవాయితీ గా జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు గుర్తించి వారికి ఏదో విధంగా సహకారం అందించాలన్నదే ఆశయమని పేర్కొన్నారు కార్యక్రమంలో సాయి మాతా ట్రస్టు సభ్యులు మరియు నిరుపేద కుటుంబాలు తదితరులు ఉన్నారు

ఉద్యోగాలు పేరిట మోసం

విశాలాంధ్ర -సదుం : సదుం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లీ శెట్టి గురుమూర్తి అలియాస్ (చిన్న)అను అతను మినిస్టర్ మరియు ఎంపీ పేర్లు చెప్పి గవర్నమెంట్ స్కూల్ నందు ఆ యోగా టీచర్లుగా ఉద్యోగం ఇప్పి స్తానని దాదాపుగా 10 మందితో 15,00,000/-(ఒక్కొక్కరితో 1,50,000/-) రూపాయలు వసూలు చేసి వారిని యోగా టీచర్లుగా నియమించైనాము అని చెప్పి స్కూలుకు పంపించాడు .అక్కడ వాళ్ళు డ్యూటీ చేసి ఎన్ని రోజులకు జీతం పడకపోతే అనుమానం వచ్చి నిలదీయగా ఇది మోసం అని తెలుసుకొని బూరుగుమంద గ్రామానికి చెందిన రెడ్డిభూ అను ఆమె ఫిర్యాదు మేరకు సదుం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది.

ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని శ్రీకాళ హస్తి డిపో మేనేజరు రాజవర్ధన్ రెడ్డి కోరారు. కార్గో డెలివరీ మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తిలో ఆర్టీసీ ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఆర్టీసీ కార్గో సేవలు ప్రజలకు మరింత చేరువ చేయడానికి డోర్ డెలివరీ సౌకర్యం అందుబాటులోకి తెచ్చిందన్నారు. తక్కువ ఛార్జీలతోనే సురక్షితంగా పార్శిల్ ఇంటికి చేర్చబడుతుందన్నారు. 50కిలోల వరకు పార్శిల్, కొరియర్లు 10కిలోమీటర్ల పరిధిలో ఇంటికి చేర్చుతామన్నారు.ప్రజలుఈఅవకాశంవినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంఎఫ్ చక్రవర్తి, ఏఎస్ఐ వెంకటేష్, ఆఫీస్, ట్రాఫిక్, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ప్రాంగణంలోని సూర్య భగవానుని ఆలయ సమీపంలో స్వామివారి రుద్ర పాదాలు చెంత ఉన్న నాగశిలల వద్ద నాగుల చవితి వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నాగశిలకు పాలు, పెరుగు, తేనె, పంచామృతం, చందనం పలు రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించడంతో పాటు విశేష పూజలు నిర్వహించి మహా మంగళ హారతులు నైవేద్యాలు సమర్పించారు. పలువురు భక్తులు ఈ పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ ,చెంచులత, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, వేద పండితులు అర్ధగిరి, పరిచారకులు గోవిందశర్మ, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి - ఆలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - చంద్రగిరి: కార్తీక శుద్ధ చవితి రోజున నాగుల చవితి పండుగను నిర్వహించుకోవడం ఆనవాయితీ. శుక్రవారం నాగుల చవితి సందర్భంగా మండలం లోని అన్ని దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. దేవాలయాల వద్ద ఉన్న ప్రధాన పుట్టల వద్ద మహిళలు చేరుకుని భారీ ఎత్తున పూజలు నిర్వహించారు. ముఖ్యంగా చంద్రగిరి లోని పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి నాగాలమ్మ ఆలయంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భారతీయ సనాతన సంప్రదాయాల్లో జంతు పూజ ఒకటిగా బావించి పకృతి పరిరక్షణకు తోడ్పడే ఈ పూజను నిర్వహిస్తుంటారు. మహావిష్ణువుకు శంఖ ఆభరణమైన నాగదేవతను పూజించే ఈ రోజునే నాగుల చవితి అంటారు. మహిళలు ఉత్సాహంగా తెల్లవారుఝామునే తలంటు స్నానమాచరించి సమీపంలో ఉన్న ఆలయాలు వద్దగల పుట్టల వద్దకు చేరుకుని పూజలు నిర్వహించడం ఈ పర్వదిన విశేషం. దీపావళి రోజున మిగిలిన బాణ సంచాను ఈ నాగులచవితి సందర్భంగా కాల్చి పిల్లలు సంబరాలు చేసుకున్నారు. దంపతులకు సంతానం కలగకపోవడానికి ప్రాచీన ఆధునిక వైద్యశాస్త్రాలు పలు రకాల కారణాలు చెబుతున్నప్పటికీ సర్పదోషం ఓ కారణమని భావించిన వారు తమ గ్రామ దేవాలయాల్లో సర్ప విగ్రహాలను ప్రతిష్టింప చేసి పూజలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. నాగుల చవితి పర్వదినాన మహిళలు ముఖ్యంగా సజ్జలు బెల్లం కలిపిన నానబియ్యం, నువ్వులు బెల్లం కలిపిన సున్ని తయారుచేసి నైవేద్యంగా సమర్పించి ప్రసాదంగా పంపిణీ చేశారు. ఆయా ఆలయాలలో ఉభయ దాతలుగా వ్యవహరించిన భక్తులు ప్రసాదాలను పంపిణీ చేశారు.

దేవాలయ అభివృద్ధికి కవచ చారిటబుల్ ట్రస్ట్ కృషి

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జాతీయ రహదారి రోడ్డులోని... హనుమంతరాయ గుండు వద్ద గల అభయాంజనేయ స్వామి గుడిని విజయ పాల డైరీ వ్యాన్ గురువారం అనుకోకుండా ఢీకొట్టడంతో గుడి ధ్వంసం అయింది. విషయం తెలుసుకున్న వెంకటగిరి పట్టణానికి చెందిన... ప్రముఖ న్యాయ వాది, కవచ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుండు మనోజ్ కుమార్ హనుమంతరాయ గుండు వద్ద గల అభయాంజనేయ స్వామి గుడి వద్దకు వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విజయ పాల డైరీ వ్యాన్ యజమాని గురువారెడ్డిని పిలిపించి మాట్లాడారు. విజయ పాల డైరీ వ్యాన్ అధినేత గురువారెడ్డి అభయాంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణం చేసి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ.గుండు మనోజ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూవిజయ పాల డైరీ వ్యాన్ అనుకోకుండా అకస్మాత్తుగా అభయాంజనేయ స్వామి గుడిని ఢీకొట్టడం, గుడి ధ్వంసం కావడం, స్వామి వారి ప్రతిమ కూడా దెబ్బతినడం కూడా జరిగిందనిఇది చాలా దురదృష్ట కరమైన సంఘటనని అన్నారు. గుడిని పునర్నిర్మాణం చేసి ఇస్తానని గురువారెడ్డి హామీ ఇచ్చారని... వారికి "కవచ చారిటబుల్ ట్రస్ట్" తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. అభయాంజనేయ స్వామి దేవాలయానికి 40 ఏళ్ల చరిత్ర ఉందని... తాను తన చిన్నతనంలో హనుమంత రాయి గుండు వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి దర్శనానికి వస్తుండే వాడినని గుర్తు చేశారు. హిందుత్వాన్ని, సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్క హైందవుడు పరిరక్షించుకోవాలని... శ్రీరాములవారి దేవాలయాలను, ఆంజనేయస్వామి వారి దేవాలయాలను హిందువులందరూ దేశమంతా నిర్మించుకోవాలని గుండు మనోజ్ కుమార్ సూచించారు.హనుమంతరాయ గుండు వద్దగల అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి "కవచ చారిటబుల్ ట్రస్ట్" తరఫున ఇతోధిక సేవలు అందిస్తానని శ్రీ.గుండు మనోజ్ కుమార్ తెలిపారు.

----- జగనన్నకి చెపుదాంలో -----

పోటెత్తిన అర్జీదారులు

విశాలాంధ్ర - నారాయణవనం : స్థానిక మండల కేంద్రమైన నారాయణవనంలో శ్రీ సౌరకాయల తాతా కళ్యాణ మండపంలో మండల స్థాయి జగనన్నకి చెపుదాం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి డిఎల్ డిఓ ఆదిశేషరెడ్డి పలు శాఖలకు చెందిన డి ఈఈలు మండల స్థాయి అధికారులు పలు సమస్యలపై అర్జీల రూపంలో అధికారులకు అందజేస్తున్న ప్రజలు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మంగా చేపట్టిన అభివరిధిలో జరుగుతున్న అవినీతులుగురించి అర్జీదారులు ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి డిఎల్డిఓ ఆదిశేషరెడ్డి పాలు శాఖలో వచ్చిన అధికారులకు ప్రజలు తమగ్రామంలో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం కావాలని అర్జీలు ఇచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తమ మండలంలో రీ సర్వేలో జరు గుతున్న అవినీతిలు పశువుల మేత తునకల మోత. చెరువుల కాలు వ కనుమరుగు. ప్రభుత్వం స్థలం జా నదు ఉన్న భూకబ్జాదా రులకు సొంతం అనే ఒక లెక్కలో రీ సర్వేలో జరిగిన అక్రమాల గురించి. జగనన్న కాలనీ పేరును అడ్డం పెట్టుకుని ఎర్ర మట్టి తరలి స్తున్న వైన్నాన్ని సచ్చి వాలయంలో ఇంటి నిర్మాణాలకు ఇసుక బిల్లు లోను దోపిడీ. ఇండ్లు కట్టకముందే బిల్లులు మంజూరు. ఒరవు కాలు వ కనుమరుగు . వికలాంగుల పెన్షన్ లో జరుగు తున్న అవినీతులు. డప్పు కళాకారులకు అందిస్తున్న పెన్షన్ లోను అవినీతులు. ప్రతి ఒక్క శాఖలో జరుగుతున్న అవినీతులు గురించి గ్రామ అభివృద్ధి గురించి పలు శాఖలో జరుగు తున్న అవినీతులు గురించి పలు శాఖ అధికారులకు అర్జీదారులు అర్జీలు సమర్పించుకున్నారు. వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అర్జీదారులు కోరారు. పలు శాఖ నుండి వచ్చి న అధికారులు ప్రజలకు స్పందిస్తూ ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలను సక్రమంగా నిర్వహిస్తామని అర్జుదారులకు ప్రజలకు అన్ని సదుపాయాలు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు గృహ సాం థులు అర్జీదారులు ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జూడో పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు ఉమ్మడి చిత్తూరు జిల్లా సబ్ జూనియర్ జూడో పోటీలను జెన్ అకాడమి, జూడో సంఘం ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, తిరుపతి జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీధర్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏ.ఓ సయ్యద్, సామాజిక వేత్తలు మున్నారెడ్డి, హర్ష వర్ధన్ లు శుక్రవారం ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుండి 120 మంది బాలబాలికలు పాల్గొన్నారు. జిల్లా జట్టు ఎంపికను డి యస్ ఏ కోచ్ గోపి, పిడి చంద్రశేఖర్ రాజు, పియిటి ఉదయకుమారి, ప్రతాప్, గుణ ల పర్యవేక్షణలో జరిగింది. ఫైనల్ పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు కు జెన్ అకాడమి, జిల్లా జూడో సంఘం అధ్యక్షులు రాజేష్, డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి ల సహకారంతో క్యాంప్ నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని జిల్లా జూడో సంఘం కార్యదర్శి కిరణ్ కుమార్ తెలిపారు.

గ్రంధాలయ వార్వత్వంలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - నారాయణవనం : స్థానిక మండల కేంద్రంలోని నారాయణవనంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం గ్రంథాలయంలో విద్యార్థులకు వాళ్ల భవిష్యత్తును ఎంచుకునే విధంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హెచ్ ఎం సులోచన. జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హెచ్ఎం శశికళ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ అధికారి జీవన్ పాల్గొన్నారు.

నాగల చవితి రోజు కళ్ళు తెరిచిన పోలేరమ్మ తల్లి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం చంద్రగిరి పట్టణం నందు వెలసిన శ్రీబ్రహ్మంగారి ఆలయ సమీపంలో గల దేవాలయం నందు పోలేరమ్మ తల్లి నాగుల చవితి రోజున కళ్ళు తెరిచినట్లు ఆలయ కమిటీ సభ్యులు, పూజారి భక్తులు తెలిపారు. నాగుల చవితి పండుగ సందర్భంగా పోలేరమ్మ తల్లి కళ్ళు తెరవడం గ్రామానికి శుభసూచకంగా ఉందని ఇది వింత గా అనిపించలేదని భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అమ్మవారు కళ్ళు తెరవడం చూపించారు. అమ్మ వారిని చూసి భక్తులు భక్తితో మొక్కులు తీర్చుకున్నారు. పోలేరమ్మ తల్లి కళ్ళు తెరవడాన్ని చంద్రగిరి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దర్శించడానికి వందలాదిమంది భక్తులు అమ్మవారి ఆలయానికి పోటెత్తారు. ఈ ఆలయానికి విచ్చేసిన భక్తులకు పోలేరమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, తీర్థప్రసాదాలు అందించారు.

సైనిక్,నవోదయ ప్రవేశ పరీక్షకై విశ్వంలో ఉచిత అవగాహన సదస్సు

విశాలాంధ్ర - తిరుపతి :స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్లో ఆదివారము (19/11/2023) ఉదయం 9:00 గం లకు సైనిక్,నవోదయ,మిలటరీ స్కూల్స్ లో 2024 విద్యా సంవత్సరంలో జాతీయ స్థాయిలో జరగబోవు ప్రవేశ పరీక్షకు సంబంధించి ఉచిత అవగాహన సదస్సు నిర్వాహించ బడునని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాఎం ఎన్.విశ్వనాథ్ రెడ్డి తెలియ చేశారు . ఈ అవగాహన సదస్సుకు 4వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వారి తలిదండ్రులు పాల్గొని ఈ పోటీ పరక్ష వివరాలు, వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలుపు తూ పరీక్షలో సీట్లు పొందడానికి మెలుకువలను పద్ధతులను తెలుపబడునని తెలిపారు . మరిన్ని వివరాలకు 939997 6999 / 868 888 8802 నెంబరులకు సంప్రదించ వచ్చునని తెలిపారు.

కృష్ణా జలాల పునః పంపిణీపై నోటిఫికేషన్లు

రద్దు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో ఈనెల 20.21 వ తేదీలో విజయవాడలో 30 గంటల నిరసన దీక్ష కార్యక్రమంలో భాగంగా వరదయ్యపాలెం మండల సిపిఐ కార్యదర్శి తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గోడ కర పత్రికలు విడుదల చేయడం జరిగింది సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకే పోరుచయ కదులుదాం రండి. అంటూ నినాదిస్తూ కేంద్రంలో బిజెపి విభజన చట్టంలో పొందుపరచిన తిలోద కాలు హామీలను ఇచ్చి వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ దన్నా రు పెడరల్ స్ఫూర్తి కి విరుద్ధంగా ఆయా రాష్ట్రాలతో సంప్ర దింపులు చేయకుండానే అడ్డు గోడలుగా నిర్ణయాలు చేయడానికి తక్షణ ఉపసంహరించుకోవాలని ఆయన డిమాం డ్ చేశారు రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్న జగన్మోహన్ రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించలేని స్థితిలో ఉన్నారని వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆయన ఆరోపించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కత్తి ధర్మయ్య బుర్ర చంద్రశేఖర్ సిద్దులయ్య పార్టీ నాయకులు కృష్ణమూర్తి వెంకటేష్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు నాగార్జున మురళి తదితరులు పాల్గొన్నారు.

ఇదెక్కడ ఘోరం

పూతలపట్టు మండలంలో వెలుగు చూసిన మూఢాచారం

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రస్తుత కంప్యూటర్ యుగంలో నేటికీ పలు గ్రామాల్లో మూఢనమ్మకాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పూతలపట్టు మండలం తేనేపల్లి పంచాయితీ ఎస్టీ కాలనీలో శుక్రవారం మూఢనమ్మకం వెలుగులోకి వచ్చింది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త గుండయ్య వేడి నూనెలో చేతులు పెట్టి బహిరంగ సత్య నిరూపణ చేసుకోవాలని భార్యను డిమాండ్ చేశాడు. దీనికి అంగీకరించిన భార్య గంగమ్మ గ్రామం నడిబొడ్డున పెద్దల సమక్షంలో వేడి నూనెలో చేతులు ఉంచడానికి

అంగీకరించింది. గ్రామం కట్టు బాట్ల మేరకు తప్పు చేసిన వారు గ్రామ నడిబొట్టిన తమ సాంప్ర దాయ ప్రకారం పూజలు చేసి నూనెను ఒక పాత్రలో పోసి వేడి చేస్తా రు. ఆ వేడి నూనెలో చేతులు ఉంచాలి. అలా ఉంచిన తర్వాత చేతు ల పై బొబ్బలు రాకపోతే తప్పు చేయనట్లుగా , బొబ్బిలి వస్తే తప్పు చేసినట్టుగా నిర్ధారిస్తారు. శుక్రవారం తనపై మోపిన అపవాదు నిరూ పణ కోసం గంగమ్మ వేడి నూనెలో చేతులు ఉంచడానికి సిద్ధపడింది. ఇందుకు గ్రామ పెద్దల సమక్షంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ విషయం పోలీసులకు స్థానిక ఎంపీడీవో తెలియడంతో హుటా హుటిన గ్రామానికి చేరుకు న్నారు. గండయ్యకు కౌన్సిలింగ్ ఇచ్చి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామ పెద్దలకు సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చారు. అయితే భార్య భర్తలైన గంగమ్మ గండయ్యలకు నలుగురు పిల్ల లు వీరికి సైతం వివాహాలు అయిపోవడం విశేషం.

బీజేపీ పూతలపట్టు నియోజకవర్గ కన్వీనర్‌గా బానుప్రకాష్

విశాలాంధ్ర - బంగారు పాళ్యం: భారతీయ జనతా పార్టీ పూతల పట్టు నియోజకవర్గం కన్వీనర్‌గా ఎల్. బానుప్రకాష్ నియమి తుల య్యారు. ఈమేరకు ఆయనకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి నుండి శుక్రవారం నియామక పత్రం అందినట్లు ఆయన తెలిపారు . గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కళాశాల అధ్యక్షు డిగా , భాగ్ కన్వీనర్ ,జిల్లా కన్వీనర్‌గా ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ,ఏబీవీపీ లొ రాష్ట్ర స్థాయి కీలక నేతగా అనేక ఉద్యమాలను విజయవంతంగా నిర్వహించారు. అనంతరం భారతీ య జనతా పార్టీ యువమోర్చా ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులుగా , బీజేపీ 2019 పూతల పట్టు నియోజకవర్గం శాసన సభ అభ్యర్థిగా , బీజేపీ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పార్టీ నియోజకవర్గ స్థాయిలో కన్వీనర్ లను నియమించింది. దీంతో యువ నేత అవసరం అని పార్టీ బాను ప్రకాష్ సేవలను జిల్లాలో ఉపోయోగించుకోవాలన్న పార్టీ నిర్ణ యంతో పూతలపట్టు నియోజకవర్గం బాధ్యతను తనకు అప్ప గించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ కోసం శక్తికి మించి కృషిచేసి పార్టీ బోలేపేతం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

ఘనంగా కటారి దంపతుల వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర- చిత్తూరు: నగర మాజీ మేయర్ కటారి అనురాధ భర్త కటారి మోహన్‌ల వర్ధంతి వేడుకలను శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నేతలైన కటారి మోహన్ అనురాధ చిత్రపటానికి పూలమాలవేసి ఘన ంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీలు దొరబాబు, శ్రీని వాసులు, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కటారి మోహన్ అనురాధ లు ఎనలేని సేవ చేశారని వారు లేని లోటు తీర్చలేమని తెలిపారు. ఈ కార్యక్ర మం లో మాజీ మేయర్ కటారి హేమలత టిడిపి నేతలు సురేంద్ర కుమార్, మోహన్ రాజ్, కటారి కుటుంబ సభ్యులు ,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహమ్మద్ రఫీ కర్మక్రియలకు హాజరైన పులివర్తి వినీల్

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని అనుప్పల్లి గ్రామ పంచాయితీ బొప్పరాజుపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ ఇటీవల దాడిలో ప్రాణాలు కోల్పోయారు ఆయన కర్మక్రీయలకు శుక్రవారం టీడీపీ చిత్తూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తినాని తనయుడు పులివర్తి వినీల్ నాయకులతో కలసి మహమ్మద్ రఫీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మీ కుటుంబానికి అండగా ఉంటామన్నారు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు కష్టకాలంలో సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, రావిళ్ళ గిరిబాబు,జె డి జగన్, విజయకుమార్ రెడ్డి, ప్రకాష్ యాదవ్, సోమ రాయలు, చెరుకూరి రవి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖర్చులు తగ్గి ఆదాయం పెరగాలి

మామిడి యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన

విశాలాంధ్ర- పలమనేరు : మామిడిలో యాజమాన్య పద్ధతులు గురించి,ప్రధానంగా ఖర్చులు తగ్గి ఆదాయం పెరిగేలా క్షేత్ర స్థాయిలో మరింత అవగాహన కల్పించాలి.పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రజలకు మరింత మేలు చేయాలి.జడ్పీ చైర్మన్. శ్రీనివాసులువ్యవసాయంలో మెళుకువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చు కొనేందుకు క్షేత్ర స్థాయిలో ఈ సమావేశాలునిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మామిడికి ప్రత్యామ్నాయ పంటలు పరిశీలిస్తూ అంతర పంటలు సాగు చేయాలన్నారు.జాయింట్ కలెక్టర్.జిల్లాలో ఉద్యాన పంటలులో యాజ మాన్య పద్ధతులను పాటించి లాభాలను పొందేలా రైతులకు అవగాహన కల్పించడం.కాయల నాణ్యతకు కవర్లు,అవసరమైన ఎరువులు క్రిమసం హారక మందులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇచ్చేందుకు చర్యలుతీసుకోవాలన్నారు.డి ఏ బి చైర్మన్. చిత్తూరు,నవంబరు 17,జిల్లాలో ఎక్కు వగా సాగు చేస్తున్న మామిడి సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు ఖర్చు తక్కువతో నాణ్యమైన ఉత్పత్తులు పొందేలా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం పాడి పరిశ్రమ కు మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. జిల్లాకలెక్టర్ షన్మోహన్ సగిలి,వ్యవసాయ సలహా మండలి నిర్ణయం మేరకు జిల్లా స్థాయిలో జరిగే వ్యవసాయ సలహా మండలి సమావేశం కొలమాసనపల్లిలో గల మండలి సభ్యురాలు రత్నారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. ప్రధాన పంటగా మామిడి సాగు చేస్తున్నారనీ రానున్న సీజన్లో రైతులు తక్కువ ఖర్చుతో నాణ్యత గల ఉత్పత్తులు పొందెలా అవగాహన మరింతగా కల్పించాలని,పశుసంవర్ధక శాఖ ద్వారా మరిన్ని సేవలు అందిం చేం దుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ పి.శ్రీని వాసులు మాట్లాడుతూ... వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి మండలి సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్,సభ్యుల కోరిక మేరకు వినూ త్నంగా వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించడంజ రుగుతుం దన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చి కొనేందుకు ప్రయో గాత్మకంగా పరిశీలన అవసరం అని,ఆ దిశగా అడుగులు వేసేందుకు ఈ విధంగా వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించడం జరుగుతోందని అన్నారు.ఉద్యాన పంటలు కు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే అంతర్గత పంట లుగా మిల్లేట్స్ సాగు చేయాలన్నారు.క్షేత్ర స్థాయిలో సమావేశాలు నిర్వహిం చడం ద్వారా అవగాహన జరుగుతోందని అన్నారు.జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.రామచంద్రా రెడ్డి మాట్లా డుతూ.. ఇప్పటికే ప్రభుత్వం గత ఏడాది మామిడికి అన్నివిధాల జిల్లా కలెక్టర్ అధ్వ ర్యంలో చర్యలు చేపట్టడం జరిగిందనీ ఈ ఏడాది మరింతగా ఖర్చులు తగ్గి అదాయం మంచి ఆదాయం పొందేలా క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని నాణ్యతను పెంచడం కోసం కవర్లు ఏర్పాటు చేసి నాణ్యతను పెంచి ఎగుమతులను ప్రోత్సహించేలా చూడాలన్నారు.ర్యాంప్ లు ను నియంత్రణ చేయడం జరుగుతు ందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన అధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. మామిడి కి సంభందించిగత నెల నుంచి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా పూత దశ నుంచి కాయలు ఏర్పడేవరకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు.శాస్త్రవేత్తల సహకారంతో ఈ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, రత్నారెడ్డి, శివ ప్రకాష్ రాజు, ప్రభాకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, మురళీకృష్ణ, రమణారెడ్డి,మోహన్ , గంగా భవాని,ప్రభాకర్,రెడ్డిరాము,ఏడిఏ,ఏవోసంధ్య,తదితరులు పాల్గొన్నారు.

25న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక పట్టణంలోని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పలమనేరు నియోజకవర్గం నందు ఈనెల 25వ తేదిన జరగబోవు "సామాజిక సాధికార బస్సు యాత్ర"ను విజయవంతం చేసే క్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులుతో సమావేశం ఏర్పాటు చేసినా ఎమ్మెల్యే వెంకటేగౌడ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, రెడ్డమ్మ కృష్ణమూర్తి, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి సుధా, హాజరైనారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... ఈనెల 25వ తేదీన జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనికోరారు. తదితరులు ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం పంచాయతీ 88 బూత్ నందు యూనిట్ ఇంచార్జ్ రవి యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆడబిడ్డ నిధి కింద 18 సంపత్సరాల నుంచి 50 ఏళ్ల ఉన్న ప్రతి మహిళకు 1500 సాయం, జిల్లా పరిధిలో మహిళలకు మొత్తంగా బస్సు ప్రయాణం తల్లికి వందనం ద్వారా ఇంట్లో ప్రతి బిడ్డకు ఏడాదికి 15వేలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. యువకులం పథకం కింద 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం ద్వారా నిరుద్యోగులు తగ్గుతారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే నారా చంద్రబాబునాయుడు ఏపీకి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ సందర్భంగా ఓటర్లను వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగేశ్వర రాజు, బూత్ కన్వీనర్ రమే ష్,మైనారిటీ సెక్రటరీ షేక్ సందాని, డేటా అనాలసిస్ట్ కిషోర్,హరి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

డెప్ అండ్ డంబ్ స్కూల్‌లో ఘనంగా శ్రీప్రియ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - చిత్తూరు : కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ సతీమణి శ్రీ ప్రియ వారి జన్మదినం సందర్భంగా డెప్ అండ్ డమ్ స్కూల్ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ప్రతి భావం తులకు కేక్‌ను తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి వారి తో సరదాగా గడిపారు. శ్రీప్రియ కి స్కూల్ విద్యార్థులు ప్రత్యేక రీతిలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్‌డా. సుధీర్ , స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఓటర్లు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఓటరు నమోదుకు యొక్క ఆవశ్యకత ఓటరు నమోదు ప్రక్రియ పై అవగాహన కార్యక్రమం జరిపినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ కలెక్టర్ కే. లక్ష్మి ప్రసన్నమాట్లాడుతూ... భారతదేశ పౌరులు 18 సంవత్సరాలు పూర్తయిన వారందరికీ ఓటు హక్కును భారత ప్రజాస్వామ్యం కల్పించిందనిఈ అవగాహనాన్ని ఉపయో గించుకొని ప్రజా రంజకమైన ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కును ఉపయోగించుకోవాలని ఉద్బోధించారు. దీనికిగాను 18 సంవత్సరాలు పూర్తి అయినా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని గరుడ యాప్ ద్వారా ఈ ప్రక్రియనుపూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్. సునీల్, అకాడమి డైరెక్టర్ డాక్టర్. రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ గీతాంజలి, హెచ్ ఓ డి లు,అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంతి ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి మృతికి నివాళులు

విశాలాంధ్ర- పలమనేరు : విశ్రాంతి ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి మృతికి ఉపాధ్యాయ సంఘాలు.ప్రజా నాయకులు శుక్రవారం గంగవరం మండలంలోనికల్లుపల్లి గ్రామంలో టీచర్ఎస్‌టి అధ్యక్షుడు బాబు రెడ్డి తండ్రి మృతి చెందడంతో పలువురు ప్రజా నాయకులు ఉపాధ్యాయులు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ, పెద్దపంజాణి మండల వైయస్సార్సీపి కన్వీనర్ బాగా రెడ్డి,జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ ఎస్ ఎస్ ఏ అజయ్ కుమార్, ఎస్ టి యు, యు టి ఎఫ్, సంఘ సభ్యులు అధ్యక్షులు మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రెడ్డి.రెడ్డిప్ప రెడ్డి,మండల ఉపాధ్యాయుల స్టాపు గంగవరం మండలం ఉపాధ్యాయ స్టాపు భాస్కర్ రావు,స్టేట్ సెక్రటరీ ఎస్ టి యు రాము, లక్ష్మీపతి, గోపాలకృష్ణ,శివ, ప్రకాష్ బాబు,గురు ప్రసాద్,మహేందర్‌రెడ్డి,నాగరాజు,దేవదాస్,బాలాజీ,హరీష్, రమణ,విశ్వనాథరెడ్డి,పాల్గొన్నారు.

ఏఎంసీలు బిఎంసిల నిర్మాణాల పనులను

వేగవంతం చేయాలి

------ జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు ------

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ఏఎంసీలు బిఎంసిల పనులు వేగంగా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆరు మండలాలలో 103 పాల కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించామని ఈ మేరకు ఏవైనా పనులు పెండింగ్ లో ఉంటే పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా ఆరు బీఎంసీయిలకు సంబంధించి పనులను వేగవంతం చేసి పూర్తి చేసి అప్పగించాలని చెప్పారు. డిసెంబర్ నెలలో ప్రారం భించాలని భావించిన మరో 165 పాల కేంద్రాలకు సంబం ధించిన పనులను వేగవంతం చేసి వాటిని పూర్తిచేయాలని వీటికి సంబంధించి పనులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. బీఎంసీయులకు సంబంధించి నిర్మాణ పనులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాల న్నారు. ఈ కార్యక్రమంలో డేయిరి డెవలప్మెంట్ అధికారి రవిచంద్రన్, డి సి ఓ బ్రహ్మానంద రెడ్డి, ఎస్ ఈ పి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, ఈ ఈ పి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, డిడి సోషల్ వెల్ఫేర్ రాజ్యలక్ష్మి, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ భాష, డివిల్ డివో రవికుమార్, అమూల్ ప్రతినిధి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

----- భవన నిర్మాణ కార్మిక సంఘం -----

ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : భవన నిర్మాణ రంగంలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు వీరందరికీ సంక్షేమ బోర్డులో చట్టం ఉన్న 2018 నుండి ఎటువంటి క్లైయిమ్స్ రిలీజ్ చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన నవరత్నాలకు మళ్ళించుకుని జీవో నెంబర్ 17 పెట్టి కోట్లాది రూపాయలు దారి మళ్ళించుకోవడం జరిగింది 1996లో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మన రాష్ట్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2007 సంవత్సరంలో మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కార్మికులకు అంద రికీ లేబర్ ఆఫీసులో ప్రతి కార్మికుడికి వెల్ఫేర్ బోర్డు కార్డు నమోదు చేసుకోవడం జరిగింది ఈ రాష్ట్రంలో 22 లక్షల పైచిలుకమంది వెల్ఫేర్ బోర్డులో నమోదు కాబడి ఉన్నారు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటాల ఫలితంగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయినా ఈ ముఖ్య మంత్రి గారు క్లైయిమ్స్ రిలీజ్ చేయకుండా నిర్మాణ రంగంలో తాపీ సెంట్రింగ్ మట్టిపని పెయింటింగ్ కార్పెంటర్ ఎలక్ట్రీషియన్ ప్లంబర్ మార్బల్స్ 38 రకాలైన టువంటి పనిచేసే కార్మికులకు ఈ వెల్ఫేర్ బోర్డు స్కీమ్స్ నమోదైన కార్మికుడికి ప్రమాదవశాత్తుగాని ఏదైనా జరిగితే సంక్షేమ బోర్డు నుండి వారికి ఆర్థిక సహాయం చేస్తారు వైయస్సార్ ప్రభుత్వం 2018 లో ఏర్పాటైన ప్రభుత్వం ఆయన నవనాలకు కోట్లాది రూపాయల దారి మళ్ళించడమే కాక మన రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న క్లైయి మ్స్ 32,000 పైచిలుక పెండింగ్లో ఉన్నవి అవి రిలీజ్ చేయమని అనేకతపాలుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశల వారి కార్యక్రమాలు అధికారులను ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు ఇచ్చిన ఈ ప్రభుత్వ అధికారులకు చలనం లేదు చట్టపరమైన సంక్షేమ బోర్డు అంటే సహాయం చేయవలసిన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకు అందజేయడంలో పాలక ప్రభు త్వాలు విఫలమైనాయి అని దుయ్యబట్టారు భవన నిర్మాణ కార్మికులను సమీకరించి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశల వారి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు భవన నిర్మాణ కార్మిక సంఘ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ డిసెంబర్ మూడున తిరుపతిలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా ప్రథమ మగాసభలో ఆదివారం తిరుపతిలో జరుగుతుంది మన సమస్యలపై ఈ మగాసభలో సుదీర్ఘంగా చర్చించి భవన నిర్మాణ కార్మిక సమస్యలపై భవిష్యత్ కార్యక్రమం రూపకల్పన చేసుకుని దశలవారీగా సమస్యలపై పోరాడే దానికి ఒక వేదిక తీసుకొని భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు కేవై రాజా .ఎన్ డి రవి .భవన నిర్మాణ కార్మిక సంఘ నగర అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు హరిబాబు. శెట్టిపల్లి రవి.ఎన్.శివ. ఏపీ బాల. రామకృష్ణ. వీరయ్య .హరి .మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కవి సమ్మేళనం

విశాలాంధ్ర - తిరుపతి : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని గోవిందరాజస్వామి దక్షిణ మాడవీధిలోని ప్రాంతీయ ప్రభుత్వ గ్రంథాలయంలో శుక్రవారం ఉదయం కవి సమ్మేళనం జరిగింది. భారత స్వతంత్ర పోరాటం ప్రధాన అంశంగా సాగిన ఈ కవి సమ్మేళనానికి సభాధ్యక్షులుగా డాక్టర్ నేమిలేటి కిట్టన్న వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దమన నీతి మొదలు కొని మొదటి సైనిక తిరుగుబాటు నుండి మహాత్మా గాంధీ సారథ్యంలో అహింసా మార్గంలో భారతీయులు ఉద్యమ బాటలో స్వతంత్రాన్ని సాధించిన విధివిధా నాలను ప్రస్తావించారు. అనంతరం డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్ తన కవితలో స్వతంత్ర ఫలాలను అధికార స్వార్థపర శక్తులు కబళించి వేస్తున్న వర్తమాన భారతీయ సమాజ దుస్థితిని ప్రశ్నిస్తూ కవితా గానం చేశారు. తర్వాత స్వాతంత్ర్యం -పరతంత్రము అంటూ వ్యాపారం పేరుతో మన దేశంలో అడుగుపెట్టి స్థానిక రాజుల వైష మ్యాల కారణంగా పరిపాలనలో వేలుపెట్టిన బ్రిటిష్ పాలకుల దమన నీతిని డాక్టర్ కలువగుంట రామమూర్తి కవితా రూపంలో వినిపించారు. అనంతరం ప్రముఖ కథా రచయిత, కవి పేరూరు బాలసుబ్రమణ్యం స్వతంత్ర పోరాటానికి సంబం ధించిన చిన్న కథతో ప్రారంభించి ఆశావహ దృక్పథంతో మన స్వతంత్ర పోరాట యోధులను స్మరించుకోవాలని, వారి మార్గంలో పయనించాలని, యువతకు మార్గదర్శకం చేశారు. తర్వాత ప్రముఖ కవి, రచయిత సురేంద్ర రొద్ద మాట్లాడుతూ.. తరతరాలుగా భారత జాతి అనుభవించిన దాస్యము, బ్రిటిష్ వారితో జరిగిన స్వతంత్ర పోరాటము వివరించారు. పుస్తక అధ్యయనం ప్రాముఖ్యతను తన కవితలో తెలియజ శారు. కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి సత్యనారాయణ మూర్తి నిర్వహించారు. పలువురు పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరగా ఆశ ఎం కామ్ ఎస్ వి యూనివర్సిటీ విద్యార్థిని స్ఫూర్తివంతమైన గానంతో కార్యక్రమం ముగిసింది.

యన్. నాగేశ్వర్‌కు డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర - తిరుపతి: అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యం నందు గ్రామీణాభివృద్ధి శాఖ సీనియర్ ఆచార్యులు ప్రొఫెసర్ సి.సుధాకర్ పర్యవేక్షణలో "సామాజిక అడవుల నిర్వహణ ద్వారా అభివృద్ధి" అన్న అంశం పై పరిశోధనలు చేసినందుకు గాను ఐఎఫ్ఎస్ అధికారి యన్. నాగేశ్వర్‌కు పి. హెచ్ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఆయన ఐఎఫ్ఎస్ అధి కారిగా ప్రాంతీయ అటవీ అధికారిగా కీలక మైన బాధ్యతలు నిర్వహిస్తున్న ప్పటికి, పరిశోధన ఆసక్తితో సామాజిక అడవుల పెంపకం గురించి పరిశోధనలు చేయ డం అభినందనీయమని పలువురు కొనియాడారు. గ్రామీణా భివృద్ధి శాఖాధిపతి మరియు బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొపె సర్ ఎం. మునినారాయనప్ప గారు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. ఫిరోజ్ బాబ్ , డాక్టర్ శ్రీనివాసులరెడ్డి, గ్రామీణా భివృద్ధి శాఖ, సోషియన్ వర్క్ అకడమిక్ కన్సల్టెంట్లు రీసెర్చ్ స్కాలర్లు, గ్రామీణాభివృద్ధి శాఖ, సోషియల్ వర్క్ విధ్యార్థిని, విధ్యార్థులు అభినందనలు తెలిపారు

జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- ఏ పి సి ఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఐరాల : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనార్థం శుక్రవారంసాయంత్రం విచ్చేసిన ఏ పి సి ఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ను చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోకనాథం, అశోక్ కుమార్ లు కాణిపాకం అతిథి గృహం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టుల కు న్యాయం జరిగేలా ఇళ్ళ స్థలాల కేటాయింపు పై నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సంఘాలు ఇస్తున్న సమస్యల వినతులను క్రోడీకరించి ప్రభుత్వం కు నివేదికలు పంపుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు వీర రాఘవులునాయుడు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ఏకపక్ష ధోరణిని మార్చుకోవాలి

కృష్ణా జలాల పునః పంపిణీ నోటిఫికేషన్ రద్దు చేయాలి

20,21న విజయవాడలో 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయండి

- సీపీఐ ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : కృష్ణా జలాల పునః పంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ అన్నారు. శుక్రవారం గూడూరు ఆర్అండ్ బీ అతిథి గృహం వద్దనున్న మహనీయుల విగ్రహాల ఎదుట గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పీడిత మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని నవంబర్ 20, 21న విజయవాడలో నిర్వహించనున్న 30 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రాజెక్టుల వారీగా 811 టీఎంసిలు కేటాయించగా విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు వాడుకుంటున్నాయన్నారు. మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును బ్రిజేష్ కుమార్ కాలరాయడంపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తోందన్నారు. కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా, బ్రిజేష్ కుమార్ తీర్పు అమల్లోకి రాకుండానే కేంద్రంలో బిజెపి ఓట్ల కోసం రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను జఠిలం చేసి లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేటాయింపులు లేని ఎగువ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించిందన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం కృష్ణా నీటి వివాదాలపై మూడు రాష్ట్రాల మధ్య సమస్య పరిష్కారం కాకముందే రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేందుకు తిరిగి బ్రిజేష్ కుమార్ ట్రిబనల్ కు కట్టబెట్టడం వెనుక ఆంధ్ర రాష్ట్రానికి అందులో రాయలసీమకు తీవ్ర అన్యాయం చేసే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. కేంద్రంలో బిజెపి విభజన చట్టంలో పొందుపరిచిన హామీలకు తిలోదకాలు ఇచ్చి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఆయా రాష్ట్రాలతో సంప్రదింపులు చేయకుండానే అడ్డగోలుగా నిర్ణయాలు చేయడానికి తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా జగన్మోహన్ రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించలేని స్థితిలో ఉన్నారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజ నాలను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదు కాక 448 మండలాల్లో కరువు విలయతా డవం చేస్తోందన్నారు. సాధారణ సాగు విస్తీర్ణానికి నోచుకోక, అరకొరగా వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. భూగర్భ జలాలు గణనీ యంగా పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సీమలు పట్టణాల కు వలస పోతున్నాయన్నారు. పశువులకు మేత లేక కబేళాలకు తరలిపో తున్నాయన్నారు. తాగునీటి ఎద్దడి ఆరంభమైందన్నారు. రాష్ట్రంలో వర్షాభా వంతో పూర్తిగా కరువు ఛాయలు అలుముకున్నాయన్నారు. కేవలం 103 కరువు ప్రభావం ఉన్నదని ప్రభుత్వం ప్రకటించడాన్ని ఆయన తప్పు పట్టారు. గతంలో వైసీపీ శ్రేణులు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటే వర్షాలు రావని, పూర్తిగా కరువు దాపురిస్తుందని చేసిన ఆరోపణలను కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో కరువు ప్రభావం లేదని చెప్పడానికి, కరువు మండలాలను ప్రకటించకుండా ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఒక్క మండలం కూడా ప్రకటించకుండా మూర?ంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కరువు పీడిత మండలాలను అదనంగా చేర్చి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం, పంట సాగు వేయని రైతులకు పెట్టుబడి సహాయం అందించాలన్నారు. ప్రత్యామ్నా య స్వల్పకాలిక పంటలకు విత్తనాలు, ఎరువులు పురుగు మందులు, పశు వుల దాణా, పశుగ్రాస విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. వ్యవసాయ యంత్రాలు సూక్ష్మనీటి సేద్యపు పరికరాలపై ఇచ్చే రాయితీని పెంచి ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు, పంట కాలు వల నిర్మాణానికి, తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిం చాలన్నారు. నిధులు నికర జలాల సాధనకై జరుగుతున్న 30 గంటల నిరసన దీక్షలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, హైదర్ అలీ, సురేష్, చందు తదితరులు పాల్గొన్నారు.